




# ప్రభాత సూర్య

PRABHATA SURYA

తెలుగు దిన పత్రిక

www.suryaa.news

హైదరాబాద్

10-12-2025

వెల: రూ.5/-

పేజీలు: 10+10

సంపుటి: 01

సంచిక: 98

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




## ఇండిగోకు కేంద్రం గట్టి షాక్

ఇండిగో షెడ్యూళ్లలో 10 శాతం కోత

పౌరవిమానయాన శాఖ మంత్రి కె రామ్మోహన్‌నాయుడు

ప్రయాణికుల ఇబ్బందికి చింతిస్తున్నా: సిఇవో

**న్యూఢిల్లీ, ప్రభాత సూర్య :** దేశవ్యాప్తంగా ప్రయాణికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన ఇండిగోకు కేంద్రం గట్టి షాక్ ఇచ్చింది. ఇండిగో షెడ్యూళ్లలో 10 శాతం కోత విధిస్తున్నట్టు కేంద్ర పౌరవిమానయాన

2లో

## తెలంగాణలో చలి పంజా..

గణనీయంగా పెరిగిన చలి తీవ్రత

సాధారణంకంటే కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదు

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** తెలంగాణలో చలి తీవ్రత గణనీయంగా పెరిగింది.

# రాష్ట్ర అభివృద్ధికి పెద్ద ఊతం

రెండ్రోజులు పాటు అట్టహాసంగా సాగిన సదస్సు

తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్ విడుదల

సిఎం రేవంత్‌పై ఆనంద్ మహీంద్ర ప ప్రశంసలు

విజన్ అద్భుతంగా ఉందన్న మాజీ ఆర్‌బిఐ గవర్నర్ దువ్వూరి

## రెండో రోజు మొత్తం రూ.1,11,395 కోట్ల పెట్టుబడులు

## సిఎం రేవంత్ సమక్షంలో పలు కంపెనీల ఒప్పందాలు

భారత్ ఫ్యూచర్ సిటీలో అత్యంత వైభవంగా నిర్వహించిన 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్' విజయవంతంగా ముగిసింది. రెండురోజుల పాటు అత్యంత ప్రతిష్టాత్మకంగా దీనిని నిర్వహించారు. ఈ అంతర్జాతీయ స్థాయి సమ్మిట్‌లో ప్రముఖ పారిశ్రామికవేత్త, మహీంద్రా అండ్ మహీంద్రా చైర్‌పర్సన్ ఆనంద్ మహీంద్రా పాల్గొని సీఎం రేవంత్ రెడ్డిపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన అభివృద్ధి దిశ, విజన్ డాక్యుమెంట్ ఆయనను బాగా ఆకట్టుకుందని వెల్లడించారు.

### తెలంగాణ మట్టిలోనే గొప్ప చైతన్యం

2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యం

పేదల్లో నిరుపేదలకు సహాయానికే ప్రాధాన్యం

విజన్ డాక్యుమెంట్-2047 రూపకల్పనలో అందరి భాగస్వామ్యం

ఆవిష్కరణ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి



7లో

## రెండో రోజు పెట్టుబడుల వెల్లువ

ఫుడ్ ప్రాసెసింగ్ డేటాసెంటర్లు

ఫార్మా సెక్టార్ క్లీన్ ఎనర్జీ లో భారీ ప్రాజెక్టులు

సిఎం కార్యాలయం వెల్లడి

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో రెండో రోజు వివిధ కంపెనీల ప్రతినిధులు తెలంగాణలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. వారితో సమావేశమైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒప్పందాలు కుదుర్చుకున్నారు.

2లో



2లో

## అందుకు అనుగుణంగా ఫ్యూచర్ సిటీ నిర్మాణం

13,500 ఎకరాల్లో గ్రీన్ సిటీగా అభివృద్ధి

ఏఐ సిటీ, హెల్త్ సిటీ, స్పోర్ట్స్ హబ్ అభివృద్ధి

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌లో ఐటి మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్,డిసెంబర్9(ఆర్‌ఎన్‌ఎ): భారీగా ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ఫ్యూచర్ సిటీని తీర్చిదిద్దుతామని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. నెట్ జీరో కార్బన్ సిటీగా అభివృద్ధి చేస్తామన్నారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌లో నిర్వహించిన సెషన్‌లో ఆయన మాట్లాడారు. హైదరాబాద్‌కు



## తెలంగాణ టెన్త్ పరీక్షల షెడ్యూల్ విడుదల

మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 వరకు పరీక్షలు

ఒక్కో పరీక్షకు మూడురోజుల గ్యాప్

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** తెలంగాణలో పదో తరగతి పరీక్షల షెడ్యూల్‌ను రాష్ట్ర విద్యాశాఖ విడుదల చేసింది. 2026 మార్చి నెల 14వ తేదీ నుంచి ఏప్రిల్ 16వ తేదీ వరకు పదో తరగతి పబ్లిక్ పరీక్షలను

## రెవెన్యూ సేవలను మరింత సులభతరం





2లో

## భారత్‌లో రూ. 1.5 లక్షల కోట్లు పెట్టుబడి

- మైక్రోసాఫ్ట్ సిఇవో సత్య నాదెళ్ల ప్రకట
- ప్రధాని మోడీతో భేటీలో పలు అంశాలపై చర్చ
- స్వాగతించిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ప్రభాత సూర్య :** మైక్రోసాఫ్ట్ అధినేత సత్య నాదెళ్ల మంగళవారం ప్రధాని నరేంద్రమోడీతో భేటీ అయ్యారు. ఆసియాలోనే

## జపాన్‌లో భారీ భూకంపం..

రిక్టార్ స్కేల్‌పై 7.2 తీవ్రత నమోదు

భారీగా ఎగసిపడుతున్న రాకాసి అలలు

సునామీ హెచ్చరికలు జారీ!

**హొక్కైడో, ప్రభాత సూర్య :** జపాన్ తీరంలో తీవ్ర భూకపం తలెత్తింది. భూకంపం తీవ్రత రిక్టార్ స్కేల్‌పై దాదాపు 7.2గా నమోదైంది.




# తెలంగాణ టెన్త్ పరీక్షల షెడ్యూల్ విడుదల

నిర్వహించనున్నట్లు తెలంగాణ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ మంగళవారం అధికారికంగా ప్రకటించింది. పరీక్షల నిర్వహణకు సంబంధించి పూర్తి టైమ్‌టేబుల్‌ను విడుదల చేస్తూ, విద్యార్థులపై ఒత్తిడి తగ్గించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు. వచ్చే ఏడాది మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 తేదీ వరకు పరీక్షలు జరగనున్నాయి. ఈ మేరకు ఎస్ఎస్‌సీ బోర్డు షెడ్యూల్ విడుదల చేసింది. మార్చి 14న ఫస్ట్ లాంగ్వేజ్, 18న సెకెండ్ లాంగ్వేజ్, 23న ఇంగ్లీష్, 28న గణితం, ఏప్రిల్ 2న ఫిజిక్స్, ఏప్రిల్ 7న బయాలజీ, ఏప్రిల్ 13న సోషల్ స్టీడీస్ పరీక్షలు జరగనున్నాయి. ఏప్రిల్ 15న ఒకేషనల్ కోర్సు పేపర్-1 భాషా పీరీక్ష, ఏప్రిల్ 16న ఒకేషనల్ కోర్సు పేపర్-2 భాషా పరీక్ష జరగనుంది. ఈ షెడ్యూల్ ప్రకారం ప్రతి పరీక్షకు మధ్య మూడు రోజుల గ్యాప్‌ను కల్పించారు. దీని ద్వారా విద్యార్థులు ఒక పరీక్ష నుంచి మరో పరీక్షకు సమగ్రంగా సిద్ధమయ్యే అవకాశం ఉంటుందని బోర్డు పేర్కొంది. గతంలో ఒకటి లేదా రెండు రోజుల గ్యాప్‌తో పరీక్షలు నిర్వహించడం వల్ల విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, ఆ పరిస్థితిని దృష్టిలో ఉంచుకునే ఈసారి గ్యాప్‌ను పెంచామని అధికారులు వెల్లడించారు. మార్చి 14న మొదటి భాష పరీక్షతో ఎస్ఎస్‌సీ పరీక్షలు ప్రారంభమవుతాయి. ఆ తర్వాత రెండో భాష, మూడో భాష (ఆంగ్లం), గణితం, సైన్స్ (ఫిజికల్ సైన్స్, బయాలజికల్ సైన్స్), సామాజిక శాస్త్రం పరీక్షలు వరుసగా నిర్వహిస్తారు. ఏప్రిల్ 13న చివరిగా సోషల్ స్టడీస్ పరీక్షతో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ముగియనున్నాయి. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఎక్కువ భాగం పరీక్షలు జరుగుతాయని బోర్డు స్పష్టం చేసింది. సైన్స్ అంశాలకు సంబంధించిన పరీక్షలకు నిర్ణీత సమయం కొద్దిగా భిన్నంగా ఉంటుందని అధికారులు తెలియజేశారు. వృత్తి విద్య (వొకేషనల్) విద్యార్థులు, ఓపెన్ స్కూల్ విద్యార్థులకు కూడా ఇదే షెడ్యూల్ వర్తిస్తుందని పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని బోర్డు అధికారులు తెలిపారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో సీసీటీవీ కెమెరాలు, ఫ్లయింగ్ స్క్వాడ్‌లు ఏర్పాటు చేయడంతో పాటు, ప్రశ్న పత్రాల గోప్యతకు ప్రత్యేక భద్రతా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. అలాగే హాల్‌టికెట్ల పంపిణీ, పరీక్ష కేంద్రాల కేటాయింపును ముందుగానే పూర్తి చేస్తామని తెలిపారు. విద్యార్థులు పరీక్షల టైమ్‌టేబుల్‌ను గమనించి, ప్రణాళికబద్ధంగా చదువు కొనసాగించాలని అధికారులు సూచించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించడమే లక్ష్యంగా ఈ షెడ్యూల్‌ను రూపొందించినట్లు బోర్డు స్పష్టం చేసింది.

# జపాన్‌లో భారీ భూకంపం..

సముద్రం అలలు 10 అడుగుల మేర ఎగసిపడుతున్నాయి. దీంతో అక్కడి ప్రభుత్వం సునామీ హెచ్చరికలు జారీ చేసింది. ముఖ్యంగా ఉత్తర జపాన్ అంతటా సునామీ హెచ్చరికలు జారీ చేయబడ్డాయి. జపాన్ తూర్పు తీరంలో సంభవించిన భారీ భూకంపం కారణంగా సునామీ హెచ్చరికలు జారీ చేశారు. స్థానిక కాలమానం ప్రకారం రాత్రి 9.13 గంటల సమయంలో ఈ భూకంపం సంభవించింది. ఇది 30 మైళ్ల కంటే ఎక్కువ లోతులో కేంద్రీక ృతమై ఉంది. దీంతో అక్కడి అధికారులు హొక్కైడో, అమోరి, ఇవాటే ప్రిఫెక్చర్ల పసిఫిక్ దీవులకు ముందస్తు సునామీ హెచ్చరికలు జారీ చేశారు. అయితే యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే మాత్రం దీని తీవ్రత 7.6గా అంచనా వేస్తుంది. ఇది సాధారణంగా రాబోయే పెద్ద భూకంపాన్ని సూచించే సంకేతం. సాధారణంగా ఈ స్థాయి భూకంపాలు తలెత్తితే తీవ్రమైన నష్టాన్ని, గణనీయమైన విధ్వంసాన్ని, ప్రాణ నష్టాన్ని కలిగిస్తాయి. సునామీలు ఎంత వినాశకరమైనవో జపాన్‌కు బాగా తెలుసు. 2011 టోహెూలో వచ్చిన భూకంపం, సునామీ విపత్తు చరిత్రలో అత్యంత దారుణమైన విపత్తులలో ఒకటి. దీని వలన 375 బిలియన్ డాలర్ల నష్టం వాటిల్లింది. 20 వేల మంది మరణించినట్లు అంచనా. ఇది ఫుకుషిమా అణు ప్రమాదానికి సమానం. అంతర్జాతీయ అణు సంఘటన స్కేల్‌లో చెర్నోబిల్‌తో పాటు ఏడవ రేటింగ్ పొందిన ఏకైక సంఘటన ఇది.

# ఇండిగోకు కేంద్రం గట్టి షాక్

శాఖ మంత్రి కె రామ్మోహన్‌నాయుడు ప్రకటించారు. తద్వారా విమాన సేవలను స్థిరీకరించడం సాధ్యమవు తుందన్నారు. ఇండిగో సేవలపై వివరణ కోరేందుకు సీఈఓ పీటర్ ఎల్బర్స్‌కు మంగళవారం పౌరవిమానయాన శాఖ సమన్లు జారీ చేసింది. ఈ భేటీ అనంతరం మంత్రి తన నిర్ణయం ప్రకటించారు. ఇండిగో అంతర్గత నిర్వహణలో వైఫల్యం, విమాన షెడ్యూళ్లు, కమ్యూనికేషన్ సరిగా లేకపోవడం వల్ల చాలా మంది ప్రయాణికులు తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొన్నారని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై ప్రస్తుతం విచారణ జరుగుతోందని, అవసరమైన చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. ఈలోగా సంస్థ కార్యకలాపాలను సమీక్షించేందుకు మరోసారి ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించినట్లు నాయుడు తెలిపారు. డిసెంబర్ 6 వరకు ప్రభావితమైన విమానాలకు టికెట్లు బుక్ చేసుకున్న ప్రయాణికులకు నూరు శాతం రిఫండ్లు పూర్తి చేసినట్లు ఇండిగో సీఈఓ మంత్రికి వివరించగా.. మిగిలిన మొత్తాలను కూడా త్వరగా వాపస్ చేయాలని ఆదేశించారు. ఇండిగో సేవల్లో ఈ పరిస్థితి తలెత్తకుండా అన్ని మార్గాల్లో విమాన సర్వీసులను తగ్గించాలని నిర్ణయానికొచ్చినట్లు మంత్రి తెలిపారు. మునుపటిలానే అన్ని గమ్యస్థానాలను కవర్ చేయాలని విమానయాన సంస్థను ఆదేశించారు. ఛార్జీలపై పరిమితి, ప్రయాణికుల సౌకర్యానికి సంబంధించి మంత్రిత్వశాఖ ఇచ్చిన అన్ని ఆదేశాలను పాటించాలని ఆదేశించారు.ఇదిలావుంటే ఇండిగో సంస్థ తాజా పరిస్థితుల నుంచి బయటపడి సాధారణ స్థితికి చేరుకుందని ఆ సంస్థ సీఈఓ పీటర్ ఎల్బర్స్ తెలిపారు. ఇండిగో సంస్థలో తలెత్తిన ఇబ్బందుల వల్ల.. అత్యవసర పనుల నిమిత్తం ఇతర ప్రాంతాలకు వెళ్లే వేల మంది ప్రయాణికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. ఈ విషయమై క్షమాపణలు కోరారు సీఈఓ. ఇండిగో విమాన సర్వీసుల్లోఇకపై ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకుంటామని పీటర్ హామీ ఇచ్చారు. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు ఇండిగో విమానయాన సిబ్బంది అంతా తీవ్రంగా శ్రమిస్తున్నారని ఆయన చెప్పారు.

# రెవెన్యూ సేవలను మరింత సులభతరం

అమరావతి: రెవెన్యూ సేవలను మరింత సులభతరం చేయాలని ఆ శాఖ ఉన్నతాధి కారులను సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు. రియల్‌టైమ్‌లో పట్టాదారు పాస్ పుస్తకాలు ఆటో మ్యుటేషన్ జరగాలని ఆయన పేర్కొన్నారు. 2027 డిసెంబర్ నాటికి భూముల రీసర్వే పూర్తి కావాలని ఆయన ఉన్నతాధికారులకు స్పష్టం చేశారు. మంగళవారం సచివాలయంలో రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌తోపాటు ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. పట్టాదారు పాస్ పుస్తకం కోసం భూ యజమానులు పదేపదే కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదని ఈ సందర్భంగా వారికి సూచించారు. రెవెన్యూ శాఖలో ఏడాదిలోగా పూర్తి ప్రక్షాళన జరగాలని వారికి తెలిపారు. ప్రతి నెలా రెవెన్యూ శాఖపై సమీక్ష నిర్వహిస్తానని వారికి ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. రాష్ట్రంలో జీరో ఎర్రర్ రెవెన్యూ వ్యవస్థ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. వెబ్ ల్యాండ్‌లో ఏ మార్పు జరిగినా అది ఆన్‌లైన్‌లో శాశ్వతంగా నిక్షిప్తం అయ్యేలా వ్యవస్థను రూపొందిస్తు న్నామని పేర్కొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధికి పెద్ద ఊతం

భవిష్యత్తులో కూడా హ్యూమన్ స్కిల్స్‌కు కీలక పాత్ర ఉంటుందని వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన విజన్ డాక్యుమెంట్‌ను పరిశీలించిన తర్వాత లక్ష్యాలను మరింత విస్తృతంగా, పెద్ద స్థాయిలో పెట్టుకోవాలని అనిపించిందని ఆనంద్ మహీంద్రా తెలిపారు. ఆ డాక్యుమెంట్‌ను చూస్తే నిపుణుల అభిప్రాయాలు మాత్రమే కాకుండా, తెలంగాణ ప్రజల ఆశయాలు కూడా ప్రతిబింబించినట్లు అనిపించిందన్నారు. యువత, మహిళలు, సమగ్ర అభివృద్ధి వంటి అంశాలు సమతుల్యంగా ఇందులో పొందుపరిచినట్లు ప్రశంసించారు. ఇంత స్ఫూర్తి దాయకమైన విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆనంద్ మహీంద్రా ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కోసం స్పష్టమైన దిశ, ధైర్యమైన లక్ష్యాలతో ముందుకు వెళ్తున్న నాయకత్వం తెలంగాణలో కనిపిస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. జహీరాబాద్‌లో మహిళలు నిర్వహిస్తున్న బ్యాటరీ తయారీ పరిశ్రమ తమకు గర్వకారణమని ఆనంద్ మహీంద్రా చెప్పారు. మహిళా సాధికారత, పారిశ్రామిక అభివృద్ధి రెండూ కలిసొచ్చేలా తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమన్నారు. నాలుగు దశాబ్దాలుగా వ్యాపార రంగంలో ఉన్న తన అనుభవంతో చూస్తే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనకు ఒక సమఉజ్జీలా కనిపిస్తున్నారని ఆనంద్ మహీంద్రా వ్యాఖ్యానించారు. భవిష్యత్తు తెలంగాణ నిర్మాణంలో ఈ తరహా నాయకత్వం కీలకంగా మారుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌లో అన్ని సెషన్లు ముగిశాయి. ఈ సందర్భంగా 'తెలంగాణ రైజింగ్ విజన్-2047' డాక్యుమెంట్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మహీంద్రా గ్రూప్ ఛైర్మన్ ఆనంద్ మహీంద్రా, అగ్రనటుడు చిరంజీవి, ఆర్‌బీఐ మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆనంద్ మహీంద్రా మాట్లాడుతూ.. దీర్ఘకాలిక లక్ష్యాలతో డాక్యుమెంట్‌ను




రూపొందించారని కితాబిచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డి దార్శనికతకు అభినందనలు తెలిపారు. 'స్కిల్ యూనివర్సిటీకి ఛైర్మన్‌గా ఉండాలని మొదట సీఎం నన్ను అడిగారు. అప్పటికే టెక్ మహీంద్రా యూనివర్సిటీకి ఛైర్మన్‌గా ఉన్నందున వద్దని చెప్పాను. అయితే, ఆయన లక్ష్యాలు, విజన్ విన్నాక తిరస్కరించలేకపోయాను. తెలంగాణ రైజింగ్ విజన్ బ్లూప్రింట్ చూశాను. ప్రజలు కేంద్రంగా దీన్ని రూపొందించారని అన్నారు. తెలంగాణ గొప్ప అభివృద్ధి సాధిస్తోందని ఆర్బీఐ మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు అన్నారు. దేశంలోనే వృద్ధిరేటు ఎక్కువగా ఉన్న రాష్ట్రంగా నిలిచిందన్నారు. 'హైదరాబాద్ ఐకానిక్ నగరంగా నిలిచింది. ప్రపంచస్థాయి కంపెనీలకు ఇప్పుడు గమ్యస్థానంగా ఉంది. నీతి ఆయోగ్ లక్ష్యాలకు అనుగుణంగా తెలంగాణ విజన్ డాక్యుమెంట్ ఉంది. దేశంలోనే వృద్ధిరేటు ఎక్కువగా ఉన్న రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. ఏటా 8-9 శాతం వృద్ధి సాధిస్తే.. తెలంగాణ తన లక్ష్యాలను అందుకోగలదు ఐటీ, ఫార్మా, బయోటెక్నాలజీకి హబ్‌గా హైదరాబాద్ నిలిచింది. భౌతిక మౌలిక వసతులతోపాటు, డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పెరగాలి. చైనా గ్వాంగ్‌డాంగ్ నమూనాను తెలంగాణ ప్రభుత్వం ఎంచుకుంది. తెలంగాణ రైజింగ్ అన్‌స్టాపబుల్ మాత్రమే కాదు.. అన్ బీటబుల్ అని సుబ్బారావు పేర్కొన్నారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌కు విభిన్న ఆలోచనలతో వచ్చిన అందరికీ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ధన్యవాదాలు తెలిపారు.

## అందుకు అనుగుణంగా ఫ్యూచర్ సిటీ నిర్మాణం

నాలుగో న్యూక్లియస్ (కేంద్రం)గా ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేస్తామన్నారు. 13,500 ఎకరాల్లో గ్రీన్ సిటీగా అభివృద్ధి చేస్తాం. ఫ్యూచర్ సిటీని మెట్రో రైలుతో అనుసంధానిస్తాం. జాతీయ, అంతర్జాతీయ పెట్టుబడులకు అనుగుణంగా తీర్చిదిద్దుతాం అన్నారు. జోన్లవారీగా విభజించి ప్రతి జోన్‌ను విభిన్నంగా తీర్చిదిద్దుతాం. ఏఐ సిటీ, హెల్త్ సిటీ, ఎంటర్‌టైన్‌మెంట్ డిస్ట్రిక్ట్, స్పోర్ట్స్ హబ్, ఎడ్యుకేషన్ జోన్, ఎకో టూరిజం హబ్ ఉంటాయి. ఫ్యూచర్ సిటీలో వర్సిటీల ఏర్పాటుకు పలు సంస్థలు ముందుకొచ్చాయి. త్వరలోనే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ప్రారంభిస్తాం. జూపార్క్ ఏర్పాటుకు వంతారాతో ఇప్పటికే ఒప్పందం జరిగింది. 400 ఎకరాల్లో డేటా సెంటర్ సిటీ నిర్మాణం జరుగుతుందని శ్రీధర్‌బాబు వివరించారు. దేశీయ, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించే ప్రపంచ స్థాయి నగరంగా భారత్ ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయనున్నట్టు శ్రీధర్ బాబు వెల్లడించారు. అద్భుతమైన మౌలిక వసతులతో ఏర్పాటయ్యే ఈ నగరాన్ని 13,500 ఎకరాలలో జీరో కార్బన్ సిటీగా రూపొందించనున్నట్టు తెలిపారు. 'భారత్ ఫ్యూచర్ సిటీ, యాజ్ ఏ మ్యాగ్నెట్ ఫర్ 3 ట్రిలియన్ డాలర్స్ తెలంగాణా' అనే అంశంపై ప్రభుత్వ ప్రణాళికలను మంగళవారం నాడు ఆయన గ్లోబల్ సమ్మిట్ లో వివరించారు.

# రెండో రోజు పెట్టుబడుల వెల్లువ

రాష్ట్రంలో పెట్టుబడులు, ఉద్యోగాలు పెంపునకు వచ్చిన భారీ ప్రాజెక్టులు ఎంతో ఉపయోగపడనున్నాయని అధికారులు పేర్కొన్నారు. ముఖ్యంగా ఫుడ్ ప్రాసెసింగ్, డేటా సెంటర్లు, ఔషధ రంగం, క్లీన్ ఎనర్జీ, ఎలక్ట్రానిక్స్ వంటి విభాగాల్లో పెద్ద ఎత్తున ఉద్యోగాలు రానున్నాయి. ఈ మేరకు ముఖ్యమం÷-తరి కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. ఇన్‌ఫ్రాకీడిసి పార్క్ 150 ఎకరాల్లో 1గిగావాట్ సామర్థ్యం గల భారీ డేటా పార్క్ అభివృద్ధి చేపట్టుందుకు రూ. 70 వేల కోట్ల పెట్టుబడులతో ముందుకొచ్చింది. జెసీకేఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ రూ.9 వేల కోట్ల పెట్టుబడితో పెద్ద స్థాయి డేటా సెంటర్ల నిర్మాణం చేపడుతోంది. దీంతో సుమారు 2 వేల మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. ఏజీపీ గ్రూప్ మొత్తం రూ.6,750 కోట్ల పెట్టుబడితో 1గిగావాట్ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనుంది. బయోలాజికల్ ఈ లిమిటెడ్ (బీఈ) టీకాలు, పరిశోధన-అభివృద్ధి, తయారీ సేవల విస్తరణలో భాగంగా రూ.3,500 కోట్ల కొత్త పెట్టుబడి ప్రకటించింది. గత పెట్టుబడితో కలిపి మొత్తం రూ.4 వేల కోట్లు అవుతుంది. 3 వేలకు పైగా ఉద్యోగాలు రాబోతున్నాయి.ఫెర్టిస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ రూ.2 వేల కోట్ల పెట్టుబడితో తెలంగాణలో అధునాతన ఆహారం?వ్యవసాయ పరిశోధన కేంద్రం ఏర్పాటు చేయనుంది. దీంతో 800 పైగా ఉద్యోగ



అవకాశాలు రానున్నాయి. స్థిర వ్యవసాయానికి అవసరమైన పోషకాలు, బయో ఉత్ప్రేరకాలు తయారీకి రూ.200 కోట్ల పెట్టుబడి ప్రతిపాదించారు.వింటేజ్ కాఫీ అండ్ బెవరేజెస్ లిమిటెడ్ ఫ్రీజ్?డ్రైడ్ కాఫీ ఎ÷-లాంట్ స్థాపనకు రూ.1,100 కోట్ల పెట్టుబడితో యూనిట్ ఏర్పాటు చేయనుంది. దీని ద్వారా వెయ్యి మంది వరకు ఉద్యోగావకాశాలు లబించనున్నాయి. రిలయన్స్ కన్స్యూమర్ ప్రోడక్ట్స్ లిమిటెడ్ రూ.1,500 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేయబోయే యూనిట్ ద్వారా వెయ్యి మందికి ఉద్యోగావకాశాలు రానున్నాయి. ఎలక్ట్రానిక్ తయారీ సేవల విస్తరణలో కేన్స్ టెక్నాలజీ ఇండియా లిమిటెడ్ రూ.1,000 కోట్లకు పైగా పెట్టుబడి ప్రతిపాదించింది.ఆర్సీసీటీ ఎనర్జీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మూడు విడతల్లో రూ.2,500 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. దీంతో 1,600 కి పైగా ఉద్యోగాలు లభించనున్నాయి. పర్వ్యా గ్రూప్ 50 మెగావాట్ల సామర్థ్యం గల గ్లోబల్ కెపాసిటీ, ఏఐ ఆధారిత డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోంది. దీని ద్వారా 3 వేల మందికి ఉపాధి వచ్చే అవకాశం ఉంది.అరబిందో ఫార్మా రూ.2 వేల కోట్లతో విస్తరణ చేపట్టి 3వేలకి పైగా ఉద్యోగాలు సృష్టించనున్నారు.హెటెరో సంస్థ మందుల తయారీ యూనిట్ల విస్తరణకు రూ.1,800 కోట్ల పెట్టుబడి ప్రకటించింది. దీంతో 9వేలకి పైగా ప్రత్యక్ష?పరోక్ష ఉద్యోగాలు సృష్టించనున్నారు.గ్రాన్యూల్స్ ఇండియా రూ.1,200 కోట్ల పెట్టుబడితో 2,500?3 వేల మందికి ఉపాధి కల్పించనుంది. భారత్ బయోటెక్ రూ.1,000 కోట్ల పెట్టుబడితో పరిశోధన, అభివృద్ధి, తయారీ సేవల కోసం ఆధునిక కేంద్రం ఏర్పాటు చేస్తోంది. దీంతో 200లకు పైగా ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. ఆహార పానీయాల తయారీ విస్తరణలో కేజేఎస్ ఇండియా రూ.650 కోట్ల పెట్టుబడికి ముందుకొచ్చింది. ఈ యూనిట్ ద్వారా 1,551 మందికి ఉపాధి దొరకనుంది. గోద్రెజ్ ఇండస్ట్రీస్ గ్రూప్ రాష్ట్రంలో పాల ఉత్పత్తి విస్తరణకు రూ.150 కోట్ల పెట్టుబడితో 5 లక్షల లీటర్ల సామర్థ్యం గల యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది.

# భారత్‌లో రూ. 1.5 లక్షల కోట్లు పెట్టుబడి

అతిపెద్ద పెట్టుబడిన ఇండియాలో పెడుతున్నట్లు సత్య నాదెళ్ల ప్రకటించారు. ఇది భారతదేశ ఆశయాలకు మద్దతు ఇస్తుందని చెప్పారు. భారతదేశ ఏఐ ఫస్ట్ ఫ్యూచర్' నిర్మించేందుకు, డెవలప్ చేసేందుకు శ్రీ17.5 బిలియన్లు అంటే రూ. 1.5 లక్షల కోట్లు పెట్టుబడి పెట్టడానికి కట్టుబడి ఉన్నట్లు వెల్లడించారు. భారతదేశం ఏఐ అవకాశంపై స్ఫూర్తిదాయకమైన సంభాషణలకు సత్యానాదెళ్ల ప్రధాని నరేంద్రమోడీకి థాంక్స్ చెప్పారు. ఆసియాలోనే మైక్రోసాఫ్ట్ అతిపెద్ద పెట్టుబడి లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన చెప్పారు. మోడీతో మీటింగ్ గురించి నాదెళ్ల ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'భారతదేశ ఏఐ అవకాశంపై స్ఫూర్తిదాయకమైన సంభాషణలకు ప్రధాని నరేంద్రమోడీకి ధన్యవాదాలు, దేశ ఆశయాలకు మద్దతు ఇవ్వడానికి, ఇండియా ఏఐ ఫస్ట్ ఫ్యూచర్‌కు అవసరమైన మౌలికసదుపాయాలు, నైపుణ్యాలు, సామర్థ్యాలను నిర్మించడంలో సహాయపడటానికి జాశ్రీ17.5 బిలియన్ల పెట్టుబడి నిబద్ధతకు కట్టుబడి ఉన్నామని అన్నారు.గూగుల్, అమెజాన్ కూడా భారత్‌లో డేటా సెంటర్లు, ఏఐ హబ్‌ల ఏర్పాటులో బిలియన్ డాలర్లు పెట్టుబడులు పెడుతున్నట్లు ప్రకటించాయి. అక్టోబర్‌లో గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ ప్రధాని మోడీతో భేటీ అయ్యారు. ఏపీలోని విశాఖపట్నంలో ఏఐ హబ్ కోసం 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి ప్రణాళికను వెల్లడించారు. ప్రముఖ టెక్నాలజీ సంస్థ మైక్రోసాఫ్ట్ భారత్‌లో భారీ పెట్టుబడి పెట్టనుంది. భారత్ తన ఏఐ లక్ష్యాలను చేరుకోవడానికి 17.5 బిలియన్ డాలర్లను పెట్టుబడిగా పెట్టనున్నట్లు కంపెనీ సీఈఓ సత్య నాదెళ్ల ప్రకటించారు. ప్రధాని నరేంద్రమోదీతో మంగళవారం భేటీ అయిన ఆయన.. ఈ పెట్టుబడి గురించి ఎక్స్ వేదికగా ప్రకటన చేశారు. భారత్‌లో ఏఐ అవకాశాలపై స్ఫూర్తిదాయక సంభాషణ తమ మధ్య జరిగిందని పేర్కొంటూ ప్రధాని మోదీతో ఉన్న చిత్రాన్ని పోస్ట్ చేశారు. దేశ ఏఐ ఆశయాలకు మద్దతుగా పెద్దమొత్తంలో పెట్టుబడి పెట్టనున్నట్లు సత్యానాదెళ్ల ప్రకటించారు. ఇది ఆసియాలోనే అతిపెద్ద పెట్టుబడి అని పేర్కొన్నారు. భారత్‌లో కృత్రిమ మేధ రంగానికి అవసరమైన మౌలిక సదుపాయాలు, నైపుణ్యాలు, సామర్థ్యాలను అందించేందుకు ఈ నిధులను వినియోగిస్తామన్నారు. రాబోయే నాలుగేళ్లలో (2026-29) మధ్య ఈ మొత్తాన్ని పెట్టుబడిగా పెట్టనున్నట్లు మైక్రోసాఫ్ట్ తన ప్రకటనలో పేర్కొంది. ఈ ఏడాది జనవరిలో ప్రకటించిన 3 బిలియన్ డాలర్లకు ఈ పెట్టుబడి అదనమని తెలిపింది. మైక్రోసాఫ్ట్ పెట్టుబడి ప్రకటనపై ప్రధాని మోదీ హర్షం వ్యక్తంచేశారు.

# తెలంగాణలో చలి పంజా..



కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3-4 డిగ్రీలు తగ్గాయి. రానున్న నాలుగు రోజులు చలి మరింత పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది. సంగారెడ్డి జిల్లా కోహిర్‌లో అత్యల్పంగా 7.2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.దాదాపు అన్ని జిల్లాల్లో కనిష' ఉషో?గ్రతలు సాధారణం కంటే 3 నుంచి 4 డిగ్రీల మేర తగ్గాయి. ముఖ్యంగా సాయంత్రం 6 గంటల నుంచి ఉదయం 8 గంటల వరకు దట్టమైన పొగమంచు కమ్ముకోవడంతో రహదారులపై ద ృశ్యత తగ్గి, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిర్మల్ జిల్లా పెంబి మండలం చింతగూడకు చెందిన 60 ఏళ్ల వ ృద్ధుడు గంగారెడ్డి చలి తీవ్రతకు బలవ్వడం ఈ పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. రానున్న రోజుల్లో చలి ప్రభావం మరింత ఎక్కువ అవుతుందని చెప్పారు. ముఖ్యంగా వచ్చే నాలుగు రోజులు (డిసెంబర్ 10, 11, 12, 13) చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాష్ట్రంలోనే అత్యల్ప కనిష' ఉషో?గ్రత సంగారెడ్డి జిల్లా కోహిర్‌లో 7.2 డిగ్రీ సెల్సియస్‌గా నమోదైంది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో చలి ప్రభావం అధికంగా ఉన్నప్పటికీ, దక్షిణ తెలంగాణలోని కొన్ని జిల్లాల్లోనూ చలిగాలుల తీవ్రత అధికంగా ఉంటుందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈనెల 16 వరకు చలిగాలుల ప్రభావం తీవ్రంగా ఉంటుందని అంచనా వేశారు. ముఖ్యంగా జగిత్యాల, సంగారెడ్డి, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల, వికారాబాద్, నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, సిద్ధిపేట, రంగారెడ్డి ఉన్నాయి.ముఖ్యంగా రాజధాని హైదరాబాద్ నగరంలోనూ చలి తీవ్రత పెరగనుందని, ఇక్కడ కనిష్ట ఉష్ణోగ్రతలు 9 డిగ్రీల సెల్సియస్ నుంచి 12 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదవుతాయని అంచనా వేస్తున్నారు. వ ృద్ధులు, పిల్లలు తప్పనిసరిగా వెచ్చటి దుస్తులు ధరించాలని, అత్యవసరమైతే తప్ప ఉదయం, సాయంత్రం వేళల్లో బయటకు రాకుండా ఉండాలని వాతావరణ కేంద్రం స్పష్టం చేసింది.

# గ్రామ అభివృద్ధికి అవసరం అంజయ్య..

# ఓటు వెయ్యాలి ఉంగరంపై

## పాములపహాడ్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ విస్తృత ప్రచారం

**ప్రభాత సూర్య, మాడుగులపల్లి ప్రతినిధి:** గ్రామం అభివృద్ధి పథకంలో దూసుకు వెళ్లాలంటే మాట తప్పని, మడమ తిప్పని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కునుకుంట్ల అంజయ్య ఉంగరం గుర్తు పై ఓటు వేయాలని పలువురు గ్రామ ప్రజలు కోరారు. నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండల పరిధిలోని పాములపహాడ్ గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా కునుకుంట్ల అంజయ్యను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.. ఈ సందర్భంగా గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి పలు కాలనీలలో గడప గడప ఎన్నికల ప్రచారాన్ని జోరుగా కొనసాగించారు ఉంగరం అభ్యర్థి అంజయ్య. గ్రామంలోని సమస్యలను, చేయాల్సినటువంటి అభివృద్ధిని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. నేను పుట్టి పెరిగిన గడ్డకు రుణం తీర్చుకునే అవకాశాన్ని కల్పించాలని, గ్రామ అభివృద్ధి కోసం నన్ను ఆశీర్వదించి, ఒక్కసారి అవకాశం ఇవ్వండి, అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తానన్నారు.నా యొక్క ఉంగరం గుర్తుపై మీయొక్క అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. చేసే పనిలో పట్టుదల మాటలో విశ్వాసం అభివృద్ధి తన ఆశయం



అన్నారు. నేను ఒక వ్యవసాయదారిని గా గ్రామంలో ఎలాంటి అభివృద్ధి కావాలో నాకు తెలుసు అన్నారు. గతంలో నాయకుల లాగా హామీలిచ్చి మర్చిపోఏ వ్యక్తిని కాదన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ వార్డ్ మెంబర్లుగా బరిలో ఉన్న ప్రతి ఒక్కరికినీ అత్యధిక మెజార్టీతో గెలిపించగలరని కోరారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ... గ్రామం అభివృద్ధి చెందాలంటే కునుకుంట్ల అంజయ్య గుర్తు ఉంగరం గుర్తుపై ఓటు వేసి ఆయనను అధిక మెజార్టీతో గెలిపించుకుంటే గ్రామ అభివృద్ధి ఆగదు అన్నారు. అంజయ్య గ్రామంలో అందరితో నవ్వుతూ పలకరిస్తూ ఎలాంటి సమస్య ఉన్న మొదటగా వచ్చి సమస్యను పరిష్కరించే దిశగా పనిచేసే అటువంటి వ్యక్తి అంజయ్య అని కొనియాడారు. గ్రామంలో ఎలాంటి ఘర్షణలకు చోటు ఇవ్వకుండా పార్టీలకతీతంగా పనిచేయగల మనస్తత్వం, వ్యక్తిత్వం ఉన్న వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది అంజయ్యనే అన్నారు. కావున ప్రతి ఒక్కరు గమనించి ఉంగరం గుర్తు పై ఓటు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు సబ్బు హరికృష్ణ రెడ్డి, ఉపాధ్యక్షులు మాంద్ర గిరి యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు..

## మంగాపూర్‌లో సర్పంచి అభ్యర్థి పబ్బతి సరిత కృష్ణ గౌడ్ ఇంటింటి ప్రచారం..

### పాల్గొన్న టి పి సి సి రాష్ట్ర కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి





**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 9:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని మంగాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి పబ్బతి సరిత కృష్ణ గౌడ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నరసాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి హాజరై ప్రసంగించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది కనుక మంగాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పబ్బతి సరిత కృష్ణ గౌడ్ ను గెలిపిస్తే గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. మంగాపూర్ గ్రామ ఓటర్లు గ్రామ అభివృద్ధి జరగాలంటే ఉంగరం గుర్తుపై ఓటేసి గెలిపించాలని ఆయన అన్నారు. ఇప్పటికే గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు, సీఎం రిలీఫ్ ఫండ్, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లాంటి అనేక కార్యక్రమాలు నిర్వహించామని, కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులను చూసి మీ అమూల్యమైన ఓటు పబ్బతి సరిత కృష్ణ గౌడ్ ఉంగరం గుర్తుపై ఓటేసి గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం కృష్ణ గౌడ్ ఇంటింటికి తిరుగుతూ బ్యాటు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. ఆయన మాట్లాడుతూ అంతర్గత రోడ్లు, డ్రైనేజ్, వీధి దీపాలు, సీసీ రోడ్లు తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది కాబట్టి గ్రామానికి అవసరమైన నిధులు మంజూరు చేయించి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా నన్నారు. ఈ కార్యక్రమంలో కే. వెంకటేష్, డి. నవీన్ కుమార్, శ్రీనివాస్ గౌడ్, నర్సింలు, అంజయ్య, ఎన్. నవీన్ కుమార్, కే. నర్సింలు, ఎం. యాదగిరి, ఎండి. ఖలీల్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నతంగా రాణించాలి

### జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 09:** విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నతంగా రాణించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సూచించారు.మంగళవారం జోగిపేట ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల తరగతి గదులను, శుభ్రతను, విద్యార్థుల హాజరును, ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్‌ను పరిశీలించారు.కలెక్టర్ తరగతుల్లో చదువుతున్న విద్యార్థులతో ప్రత్యక్షంగా ముచ్చటిస్తూ సిలబస్ పూర్తయిందా, బోధన విధానం ఎలా ఉంది, పాఠాలు అర్థమవుతున్నాయా, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఆరాతీశారు. విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టి చదువులో ముందుండాలని, ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను ప్రతిరోజూ పునశ్చరణ చేయాలని సూచించారు.ప్రధానోపాధ్యాయురాలిని మొత్తం విద్యార్థుల సంఖ్య, రోజువారీ హాజరు, బోధన , తరగతుల నిర్వహణకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజూ విద్యార్థుల పూర్తి హాజరు ఉండేలా చర్యలు తీసుకోవాలనీ,సిలబస్‌ను నిర్ణీత సమయానికి పూర్తిచేసి, రివిజన్ క్లాసులను నిర్వహించాలన్నారు. విద్యార్థులను పరీక్షలకు అన్ని విధాల సిద్ధం చేయాలని సూచించారు. కలెక్టర్ వెంట రెవెన్యూ డివిజనల్ అధికారి పాండు, తహసిల్దార్ మధుకర్ రెడ్డి,ఇంచార్జీ ప్రధానోపాధ్యాయురాలు సుధ ,తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాబిన్ హుడ్ కు ఘన నివాళులు అర్పించిన ప్రజాసంఘాల నాయకులు

### పాలమూరు ప్రజల దేవుడు పండుగల సాయన్న ు– గోపి రజక

### పండుగల సాయన్న సామాజిక సేవా సంస్థ అధ్యక్షులు కృష్ణ ప్రజలను చైతన్యం చేస్తున్న తీరు అమోఘం


**మహబూబ్నగర్, డిసెంబర్ 09( ప్రభాత సూర్య ):** పాలమూరు ప్రజల్లో దేవుడిగా కొలువబడే పండుగల సాయన్న 1860 నుండి 1900 మధ్య కాలంలో జీవించిన బహుజన వీరుడు తెలంగాణ రాబిన్ హుడ్ అని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక అన్నారు. మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని వీరన్న పేట్ లో పండుగల సాయన్న సమాధి దగ్గర మంగళవారం ఆయన సమాధిపై పుష్పగుచ్చం ఉంచి నివాళులు అర్పించి ఆయన చేసిన సేవలను , నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన తీరును స్మరించుకున్న తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు కేతూరి శివన్న, పండుగల సాయన్న సామాజిక సేవా సంస్థ రాష్ట్ర అధ్యక్షులు కృష్ణ ముదిరాజ్. తదనంతరం గోపి రజక మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనలో దొరలు, భూస్వాములు, కరణములు, జమీందారులు ప్రజలందరినీ పీడించి, హింసించి దోపిడీ సాగిస్తున్న తరుణంలో వారి అధికారాలను ప్రశ్నించి, ఎదిరించి, బహుజన రాజ్య స్థాపన చేసిన గొప్ప బహుజన వీరుడు. కిన్నెర కళాకారులు (దక్కలి కులం వారు) పండుగల సాయన్న కథాగానం చేస్తూ, సాయన్న జీవిత గాథను, జమీందారుల దుశ్చర్యలను, పేద ప్రజలకు చేసిన సేవలను, ఆకలితో అలమటిస్తున్న ప్రజల ఆకలి తీర్చిన విధానాన్ని నేటికీ వివరిస్తున్న తీరు అమోఘం.అయన పేదల కోసం ధనధాన్యాలను పంచి, పెళ్లిళ్లకు సహాయపడి, విద్యకు తోడ్పడి 'తెలంగాణ రాబిన్ హుడ్' గా పేరుపొందిన బహుజన వీరుడని కొనియాడారు.

## కోటంల వెంకటేష్ ను గెలిపించండి గ్రామం అభివృద్ధి చెందుతుంది ..

### టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్09:** కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి అన్నారు. మంగళ వారం ఆయన హత్నూర మండలం కాసాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి కోటంల వెంకటేశంకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది కనుక మనకు అవసరమైన నిధులు మంజూరు అవుతాయన్నారు.సర్పంచిగా కోటంల వెంకటేష్ ను గెలిపిస్తే కాసాల కు తైబజర్,అదేవిధంగా 12వ వార్డులో మార్కెట్ ఏర్పాటుతోపాటు ,కాసాల నుండి దౌల్తాబాద్ వెళ్ళే ప్రధాన రహదారి విస్తరణకు కృషి చేస్తానని ఆయన గ్రామస్తులకు హామీ ఇచ్చారు.కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచి అభ్యర్థి కోటంల వెంకటేష్ కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అర్హులైన ప్రతి పేద వానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.కాసాలలో గ్రామంలో 32 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని తెలిపారు. అనంతరం అభ్యర్థి కోటంల వెంకటేష్ మాట్లాడుతూ గత సర్పంచి ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన కూడా తన కండక్టర్ ఉద్యోగానికి సైతం రాజీనామా చేసి గ్రామంలో సేవా కార్యక్రమాలు చేస్తున్నానని తెలిపారు.గ్రామ ప్రజలు, విద్యావంతులు,ఉద్యోగస్తులు, యువకులు అమూల్యమైన మీ ఓటును కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆందోలు అమదయ్య, ఆందోలు కళ్యాణ్ కుమార్,దేవేందర్,వెంకట్ రెడ్డి, విప్లవ కన్నా,సున్నపు రాజు,పాముల సాగర్,సలావుద్దీన్,చేరుముందటి ఆశయ్య, ఆందోలు సాయిలు,పాముల మహేష్ తదితరులు పాల్గొన్నారు.





## గ్రామస్తులు బూటకపు మాటలు నమ్మి మోసపోవద్దు

**బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి అందోల్ శరత్ చంద్ర**

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 9 :** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం కాసాల గ్రామంలో స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో పోటీ చేస్తున్న బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి అందోల్ శరత్ చంద్ర కాసాల గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లను ఆకట్టుకుంటున్నాడు. మంగళవారం రోజు గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించి ఓటర్లను కలుస్తూ తనదైన శైలిలో ముందుకు దూసుకుపోతున్నాడు. అయితే కాసాల గ్రామానికి చెందిన 12వ వార్డు విషయంలో నేను సర్పంచిగా గెలిస్తే దౌల్తాబాద్ గ్రామంలో విలీనం చేస్తానని తనపై లేనిపోని అపోహలు నిందలు వేస్తున్నారని, అలాంటి అబద్ధపు మాటలు నమ్మవద్దని, నేను రాబోయే ఎన్నికల్లో సర్పంచిగా గెలిస్తే 12వ వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అలాగే గత రెండు సంవత్సరాల నుండి గ్రామంలో వివిధ రకాల స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహిస్తూ గ్రామ అభివృద్ధిలో తన వంతు కృషి చేశానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. అలాగే ఈ ఎన్నికల్లో సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాన్ని అన్ని విధాల ముందుండి అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఆయన తెలిపారు. తనకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని పార్టీల నాయకులతో సంబంధాలు ఉన్నాయని వారి ద్వారా డెవలపింగ్ ఫండ్స్ తెచ్చి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని తెలిపారు.గ్రామాన్ని తన సొంత నిధులతో తో పాటు ప్రభుత్వ నిధుల ద్వారా మరింత అభివృద్ధి చేసి మీకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేరుస్తానని ఆయన ప్రజలకు హామీలు ఇచ్చారు. జరగబోయే ఎన్నికల్లో ఉంగరం గుర్తుకు ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన అభ్యర్థించారు.

## ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎం.బి. సి చైర్మన్ జెరిపేట్ జైపాల్..



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** మియాపూర్ డివిజన్ పరిధిలోని స్టాలిన్ నగర్ లో ఎల్లమ్మ, పోచమ్మ ఆలయం లో మంగళ వారం రోజు నిర్వహించిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవమునకు హాజరై పూజా కార్యక్రమాల్లో పాలుపంచుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జెరిపేటి జైపాల్ . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కవి రాజ్, సూర్య రాథోడ్ జర్నలిస్ట్ బండి రామకృష్ణ గౌడ్ లను స్టాలిన్ నగర్ కాలనీవాసులు మైదంశెట్టి రమేష్, హనుమంత రావు, శంకర్ గౌడ్ లు వారిని శాలువాలతో సత్కరించి సన్మానించించారు. కన్నుల పండుగల జరిగిన అమ్మ వారి కళ్యాణ మహోత్సవం లో భక్తులు, వివిధ పార్టీలకి చెందిన నాయకులు, ప్రజలుపెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వైభవంగా రేణుక ఎల్లమ్మ కల్యాణ మహోత్సవ కార్యక్రమం...

మియాపూర్ ప్రభాత సూర్య : మియాపూర్ డివిజన్,స్టాలిన్ నగర్ కాలనీలో వైభవంగా రేణుక ఎల్లమ్మ కల్యాణ మహోత్సవ కార్యక్రమంలో కాలనీ వాసుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరై , ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజలలో పాల్గొన్న బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో , ఆయురా రోగ్యాలతో సుభిక్షంగా ఉండాలి కోరుకున్నానన్నారు, మన తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలను రేపటి తరానికి తెలియజేస్తూ ప్రతి కార్యక్రమం నిర్వహించడం చాలా అభినందనీయమన్నారు, కల్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించిన కమిటీ సభ్యులకు, కాలనీవాసులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు, ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు ప్రభాకర్, రమేష్, ముకేష్, శంకర్, దత్తపాణి, చంద్రమోహన్ రెడ్డి, సీనియర్ నాయకులు గణేష్ ముదిరాజ్, రాజేష్ గౌడ్, నవీన్ యాదవ్, రాము, హరి మొదలగు వారు పాల్గొన్నారు.



తలవంచి సమస్య వింటా

# తలెత్తుకునేలా అభివృద్ధి చేస్తా

**బిఆర్ఎస్ పార్టీ బ్యాటు గుర్తు అభ్యర్థి సబ్బు నర్సిరెడ్డి... ప్రచారం లో ముందంజ లో బ్యాట్**



**ప్రభాత సూర్య వేములపల్లి డిసెంబర్ 9:** గ్రామం అభివృద్ధి పథకంలో దూసుకు వెళ్లాలంటే మాట తప్పని మడమతిప్పని టిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి సబ్బు నర్సిరెడ్డి బ్యాట్ గుర్తుపై ఓటు వేయాలని పలువురు గ్రామ ప్రజలు కోరారు. నల్గొండ జిల్లా వేములపల్లి మండల పరిధిలోని లక్ష్మీదేవిగూడెం గ్రామపంచాయతీ టిఆర్ఎస్ పార్టీ సర్పంచి అభ్యర్థిగా సబ్బు నర్సిరెడ్డి నీ అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కలిసి ఎరుకలగుట్ట ,తాళ్లగడ్డ గ్రామాలలో గడప గడప ఎన్నికల ప్రచారాన్ని జోరుగా కొనసాగించారు. గ్రామంలోని సమస్యలను చేయాల్సినటువంటి అభివృద్ధిని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను పుట్టి పెరిగిన గడ్డ రుణం తీర్చుకునే అవకాశాన్ని కల్పించాలని గ్రామ అభివృద్ధి కోసం నన్ను ఆశీర్వదించి ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తానన్నారు నా యొక్క బ్యాట్ గుర్తుపై మీయొక్క అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. అలాగే టిఆర్ఎస్ పార్టీ వార్డు మెంబర్లుగా బరిలో ఉన్న ప్రతి ఒక్కరిని అత్యధిక మెజారిటీతో గెలిపించగలరని కోరారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి చెందాలంటే సబ్బు నర్సిరెడ్డి బ్యాట్ గుర్తుపై ఓటు వేసినర్సిరెడ్డి నీ అధిక మెజారిటీతో గెలిపించుకుంటే గ్రామం అభివృద్ధి అన్నారు. నర్సిరెడ్డి గ్రామంలో అందరితో నవ్వుతూ ఎలాంటి సమస్య ఉన్న మధురంగా వచ్చే సమస్యను పరిష్కరించే దిశగా పనిచేసే అటువంటి వ్యక్తి నర్సిరెడ్డి కొనియాడారు. ప్రతి ఒక్కరు గమనించి బ్యాట్ గుర్తుపై ఓటు వేయాలని సూచించారు.

## యాపూర్ శ్రీ రేణుక ఎల్లమ్మ కల్యాణ మహోత్సవం లో పాల్గొన్న యలమంచి ఉదయ్ కిరణ్ మరియు బృందం.....



**మియాపూర్ ప్రభాత సూర్య :** మియాపూర్ స్టాలిన్ నగర్ ఎల్లమ్మ -పోచమ్మ దేవాలయ కమిటీ ఆహ్వానం మేరకు,యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు & ఛైర్మన్ మరియు మియాపూర్ డివిజన్ జనరల్ సెక్రటరీ శ్రీ యలమంచి ఉదయ్ కిరణ్ , స్టాలిన్ నగర్‌లో నిర్వహించిన పవిత్ర శ్రీ రేణుక ఎల్లమ్మ కల్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ మహోత్సవంలో ప్రధాన ఆకర్షణగా నిర్వహించిన కల్యాణం అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులకు ఆత్మీయతతో, సేవాభావం తో అన్నప్రసాదం అందించారు. ఈ సందర్భంగా సమాజ సేవపట్ల ఉన్న కట్టుబాటును ఉదయ్ కిరణ్ మరొకసారి చాటుకున్నారు. దేవాలయ కమిటీ సభ్యులు శ్రీ యలమంచి ఉదయ్ కిరణ్ ని శాలువాతో సత్కరించి గౌరవించారు. ఈ కార్యక్రమంలో వంశీ, గోకినేపల్లి రమేష్, రత్నాచారి, వాసు, రాహుల్, గోపి, వినోద్, వినయ్ పాల్గొని, భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు, సంప్రదాయ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం అమ్మవారి దివ్య ఆశీర్వాదాలు అందుకున్నారు. సాంప్రదాయ వైభవం, సాంస్కృతిక శోభ, భక్తి పూర్వక వాతావరణంతో ఈ మహోత్సవం ఘనంగా నిర్వహిం చబడింది. ప్రాంతం నలుమూలల నుండి భక్తులు భారీగా హాజరై అమ్మవారి దివ్య కటాక్షాలు పొందారు.

## మర్రిగూడ మండలంనికి ELV పౌండేషన్ చైర్మన్ భాస్కర్ అన్న రాక ప్రజలు నీరాజనం



**మర్రిగూడ డిసెంబర్ 9 ప్రభాత సూర్య :** పేద విద్యార్థులకు,ప్రజలకు ఎల్లప్పుడు సేవ చేస్తున్నటువంటి ELV ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ మర్రిగూడ మండలం లో రాజపేట గ్రామానికి చెందిన బీసీ నాయకుడు కొండల్ ముదిరాజ్ సర్పంచ్ అభ్యర్థికి ప్రచారంలో పాల్గొన్నారు. బీసీలు అంత కలిసి అధిక మెజార్టీతో గెలిపించి గ్రామ అభివృద్ధిని చేసుకోవాలని అన్నారు. తన వంతు గ్రామ అభివృద్ధికి గ్రంథాలయం, మంచినీటి ప్లాంటును, వ్యాయామశాలను తన సొంత నిధులతో ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. యువకులు అందరూ ప్రజాప్రతినిధులుగా సర్పంచులుగా,ఎంపీటీసీలుగా కావాలని ప్రజల అభివృద్ధి చెందాలని అన్నారు. మర్రిగూడ మండలానికి ఎల్లప్పుడూ ఈ ఎల్ వి ఫౌండేషన్ బాసటగా నిలుస్తుందని వివరించారు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ బహుజన నాయకులు సామాజిక కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## జిల్లా కలెక్టరేట్ లొ తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన జిల్లా అదనపు కలెక్టర్ మాధురి



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 9:** సంగారెడ్డి జిల్లా సమీకృత కలెక్టరేట్ కాంప్లెక్స్ ఆవరణలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని అడిషనల్ కలెక్టర్ మాధురి ( రెవెన్యూ )ఆవిష్కరించారు. తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా అధికారులు, డిఆర్ఓ, కలెక్టరేట్ లోని అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రిక్కల మహేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన పెద్దగోని రమేష్ గౌడ్



**చౌటుప్పల్.డిసెంబర్ 09. ప్రభాత సూర్య :** చౌటుప్పల్ మండలం,ఎల్లగిరి గ్రామ పంచాయతీ సర్పంచిగా రిక్కల మహేందర్ రెడ్డి మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ఎల్లగిరి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇన్చార్జ్ పెద్దగోని రమేష్ గౌడ్ రిక్కల మహేందర్రెడ్డి కి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు. ఈ సందర్భంగా రిక్కల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. సర్పంచ్ గా పోటీ చేయడానికి అవకాశం కల్పించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే గ్రామ సర్పంచిగా ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన చౌటుప్పల్ మండల, చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు , ఎల్లగిరి గ్రామ ప్రజలకు, నాయకులకు, మిత్రులకు,ఎల్లగిరి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇంచార్జ్ పెద్దగోని రమేష్ గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామాభివృద్దే ధ్యేయంగా ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని అన్నారు.



# ఘనంగా దళిత జర్నలిస్టుల ఫోరం11వ వార్షికోత్సవ వేడుకలు.

### పాల్గొన్న అంబేద్కర్ సేవాసమితి రాష్ట్ర అధ్యక్షుడు కొండాపురం జగన్

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 09:** దళిత జర్నలిస్టుల ఫోరం స్థాపించి పదేళ్లు పూర్తి చేసుకుని 11వ సంవత్సరంలో అడుగుపెట్టిన సందర్భంగా మంగళవారం అంబేద్కర్ కార్యాలయం సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కేక్ కట్ చేసి జర్నలిస్టులు పరస్పరం శుభాకాంక్షలు పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అంబేద్కర్ సేవాసమితి రాష్ట్ర అధ్యక్షుడు కొండాపురం జగన్ విచ్చేసి మాట్లాడుతూ దళిత జర్నలిస్టుల ఫోరం జర్నలిస్టుల హక్కుల సాధనకు సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. అంబేద్కర్ సిద్ధాంతాలను మీడియా ద్వారా ప్రజల్లోకి విస్తృతంగా చేరవేయడం ప్రతి జర్నలిస్టు యొక్క బాధ్యతగా భావించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నాయకుని గోవర్ధన్, దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తలారి యాదగిరి, ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు రాపాక విజయరాజు, పుల్కల్ మండల ప్రధాన కార్యదర్శి బేగరి రవికుమార్, నాగేశ్వర్ రావు, రాజు, సురేష్, చంద్రకాంత్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# దాతృత్వాన్ని చాటుకున్న కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ నాయకుడు అంకం శ్రీనివాస్

### అనారోగ్యంతో ఉన్న చిన్నారికి1. 5 లక్షలతో ఆక్సిజన్ కాన్సంట్రేటర్ అందజేశారు



**గండిపేట్ : సూర్య ప్రతినిధి:** ప్రార్థించే చేతులకన్నా సహాయం చేసే చేతులే మిన్న అన్న పదానికి నిర్వచనం గా బండ్లగూడ జాగిర్ సర్కిల్ కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ అధ్యక్షుడు అంకం శ్రీనివాస్ నిలిచారు. బండ్లగూడ సర్కిల్ ప్రాంతంలో నివాసముండే మంచు కట్ల శ్రీనివాస్ తన కుమారుడు ని గత కొన్ని నెలల క్రితం వీధి కుక్క కరవడంతో అనారోగ్యంతో మంచానికి పరిమితం అయ్యాడు . తన కుమారుడికి లక్షల రూపాయలు ఖర్చు చేసి కార్పొరేట్ హాస్పిటల్లో మెరుగైన వైద్యం చేయించినప్పటికీ చిన్నారి ఇంకా కోలుకోకపోవడంతో. ఆ తండ్రి నెల నెల హాస్పిటల్ లో వైద్యం చేయించుకోలేక తన ఇంట్లోనే ఒక గదిలో వైద్యుల సూచనల మేరకు కుమారుడికి వైద్యం అందిస్తున్నాడు. ప్రతినెల ఆ తండ్రికి లక్షల్లో ఖర్చు అవుతుండగా చాలామంది దాతలను సహాయం కోరాడు. అయినా కొంతమంది తమకు తోచినంత సహాయం చేసినప్పటికీ ప్రతినెల ఆక్సిజన్ కాన్సంట్రేటర్ కి వెంటి లెటర్ కు ప్రతినెల వేలల్లో ఖర్చు అవుతుండడంతో దాతల సహాయం కొరకు ఎదురుచూస్తున్న బాధితుడికి. తన వంతు సహాయంగా 1.5 లక్షలతో ఆక్సిజన్ కాన్సంట్రేటర్ ను ఇప్పించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. అంకం శ్రీనివాస్ కు చిన్నారి తండ్రి కృతజ్ఞతలు తెలిపాడు. ఈ కార్యక్రమంలో గద్దె శంకరయ్య, గాజుల అనంతస్వామి, జక్క దుర్గేష్, రాపోలు అశోక్ తదితరులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపుకునకు మద్దతు గా పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ



**గట్టుప్పల . ప్రభాత సూర్య డిసెంబర్.9:** గట్టుప్పల్ మండల కేంద్రంలో చివరి రోజు ప్రచారంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలోభారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. సిపిఎం బలపరిచిన బీఆర్ఎస్ అభ్యర్థి అవ్వారి శ్రీనివాస్ ను గెలిపించాలని మాజీ జడ్పీటిసి కర్నాటి వెంకటేశం కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ హయాంలో నే గ్రామంలో అభివృద్ధి జరిగిందని అన్నారు. ఫార్మాకంపెనీ కి అనుమతులు ఇచ్చిన వ్యక్తి కి ఓట్ల వేయకుండా బుద్ధి చెప్పాలని కోరారు. అభ్యర్థి అవ్వారి శ్రీనివాస్ మాట్లాడుతూ నాకు ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తనాని కోరారు. గ్రామ ప్రజలందరూ నాకు ఓటు వేసి గెలిపించగలరాని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అవ్వారి గీత శ్రీనివాస్ ఇడం కైలాసం,కర్నాటి అశోక్ బండారు చంద్రయ్య,చిలుకూరి ఆంజయ్య, పున్న కిషోర్ కర్నాటి వెంకటేశం,నారని జగన్,శంకర్ రెడ్డి, మంగ వెంకటేష్, కుండే వెంకటేష్ చేరుపల్లి కృష్ణ, కర్నాటి సుధాకర్ బిఆర్ఎస్ నాయకులు సిపిఎం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు






# ఎన్నికల ప్రక్రియలో పోలింగ్ అధికారుల పాత్ర అత్యంత కీలకమైనది

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 09 :** ఎన్నికల్లో ప్రిసైడింగ్ అధికారుల పాత్ర అత్యంత కీలకమైనదని, పోలింగ్ విధులను ప్రిసైడింగ్ అధికారులు సమర్థంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ పి. ప్రావీణ్య సూచించారు. మంగళవారం జోగిపేట ఎన్ ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెండవ దశ పంచాయితీ ఎన్నికలకు సంబంధించి ప్రిసైడింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ తరగతులను సందర్శించిన కలెక్టర్, ఈ సందర్భంగా ప్రిసైడింగ్ అధికారులకు పోలింగ్ విధులకు సంబంధించి పలు సూచనలు చేసారు. పోలింగ్ ప్రక్రియలో పీ.ఓ.లు క్రియాశీలకంగా వ్యవహరించాలన్నారు. నిబంధనలు పక్కాగా పాటిస్తూ పోలింగ్ ప్రక్రియను సాఫీగా నిర్వహించాలని, ఏ చిన్న తప్పిదానికి తావివ్వకూడదని చెప్పారు. సమయ పాలనను పాటిస్తూ, సకాలంలో నిర్దేశించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని తెలిపారు. పోలింగ్ మెటీరియల్ ను జాగ్రత్తగా సరిచూసుకుని తీసుకోవాలన్నారు. చెక్ లిస్టుకు అనుగుణంగా బ్యాలెట్ పత్రాలు, ఇతర సామాగ్రి ఉందా లేదా అన్నది క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి పోలింగ్ స్టేషన్ కు చేరుకొని ఓటింగ్ నిర్వహణ ఏర్పాట్లను ముందస్తుగా చక్కబెట్టుకోవాలని కలెక్టర్ మార్గనిర్దేశం చేశారు. సీటింగ్ అరేంజ్ మెంట్, సీక్రెట్ ఓటింగ్ కంపార్ట్మెంట్ వంటి వాటిని నిబంధనలకు అనుగుణంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఓటింగ్ విషయంలో గోప్యత నూటికి నూరు శాతం అమలు జరిగేలా చూడాలన్నారు. అనుమతి ఉన్న వారిని మాత్రమే పోలింగ్ కేంద్రాల లోపలికి అనుమతించాలన్నారు. ఎన్నికల సంఘం రూపొందించిన హ్యాండ్‌బుక్‌ను పీఓలు క్షుణ్ణంగా చదివి స్పష్టమైన అవగాహన ఏర్పరచు కోవాలని, పోలింగ్ విధుల సందర్భంగా అన్ని నిబంధనలను పక్కాగా అమలయ్యేలా చూడాలని కోరారు. పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలు సాఫీగా జరిగి గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, సజావుగా పూర్తయ్యేలా సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని, ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలిస్తూ కట్టుదిట్టమైన పర్యవేక్షణ జరపాలని పీ.ఓలకు సూచించారు. ఎలాంటి సందేహాలు ఉన్నా, ముందుగానే నివృత్తి చేసుకోవాలని చెప్పారు. శిక్షణ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి పాండు,ప్రిసైడింగ్ అధికారులు, మాస్టర్ ట్రైనర్లు, తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా రెండవ దశలో జరగనున్న ఎన్నికలకు సంబంధించిన అందోల్, పుల్కల్,చౌటకూర్,రాయికోడ్, వట్ పల్లి, ఝరాసంగం. కోహిర్,మునిపల్లి, మొగడం పల్లి,జహీరాబాద్ మండలాల ప్రిసైడింగ్ అధికారులకు కూడా రెండవ విడత శిక్షణ కార్యక్రమం ఆయా మండల కేంద్రాలలో నిర్వహించారు.

# మొదటి విడత పోలింగ్ కు అన్ని ఏర్పాట్లతో సిద్ధం






### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య
### మొదటి విడత పోలింగ్,కౌంటింగ్
### నిర్వహణ ఏర్పాట్లపై వీ.సీ ద్వారా సమీక్షించిన
### రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 9 :** గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. మంగళవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణీ కుముదిని పోలింగ్, కౌంటింగ్ ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ ప్రావీణ్య, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, అడిషనల్ ఎస్పీ రఘునందన్ రావు, ఎన్నికల సాధారణ పరిశీలకులు కార్తీక్ రెడ్డి, వ్యయ పరిశీలకులు రాకేష్, జడ్పీ సీఈవో జానకి రెడ్డి, నోడల్ అధికారులు జిల్లా నుండి పాల్గొన్నారు. తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ఏర్పాటు, పోస్టల్ బ్యాలెట్, వెబ్ క్యాస్టింగ్ ఏర్పాట్లు, పోలీసు బందోబస్తు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు, నిఘా బృందాల పనితీరు పర్యవేక్షణ తదితర అంశాలపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణీ కుముదిని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొదటి విడత 11న జరగనున్న ఎన్నికల పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా ముందస్తు ప్రణాళికతో పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లాలో మొదటి విడతగా ఈ నెల 11న పోలింగ్ నిర్వహించనున్న మండలాల్లో చేపట్టిన ఏర్పాట్ల గురించి కలెక్టర్ తెలియ జేశారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామన్నారు. తొలి విడతలో జిల్లాలోని గుమ్మడిదల, హత్నూర, కంది, కొండాపూర్, పటాన్చెరు, సదాశివపేట్, సంగారెడ్డి మండలాలలో ఈ నెల 11న పోలింగ్ నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. పోలింగ్ నిర్వహణలో భాగంగా డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలుగా ఎంపిక చేసిన మండల పరిషత్ కార్యాలయాలకు పోలింగ్ మెటీరియల్ పంపడం పూర్తయ్యిందని, పోలింగ్ సిబ్బంది బుధవారం ఉదయం డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల నుండి పోలింగ్ సామాగ్రి తీసుకుని నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు బందోబస్తు మధ్య చేరుకునేలా కట్టుదిట్టంగా ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రిసైడింగ్ అధికారులకు ఎన్నికల నిర్వహణ విధులపై శిక్షణ తరగతులు ఏర్పాటు చేసి పూర్తి అవగాహన కల్పించామని, మూడు విడతల ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలకు సిబ్బందిని కేటాయించామని తెలిపారు. ఓటింగ్ ప్రక్రియ పూర్తయిన అనంతరం కట్టుదిట్టమైన భద్రత నడుమ ఓట్ల లెక్కింపు జరిపి ఫలితాలను ప్రకటించేలా కౌంటింగ్ కు ఏర్పాట్లు చేశామని అన్నారు. పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలు పూర్తి పారదర్శకంగా, సాఫీగా జరిగేలా సూక్ష్మ పరిశీలకులను నియమించామని తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి భద్రతా ఏర్పాట్లు చేపడుతున్నామని, వెబ్ క్యాస్టింగ్ చేయిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ జిల్లాలో మొదటి విడత పోలింగ్ నిర్వహణకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామని, అన్ని విధాల పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని కమిషనర్ కు తెలిపారు.



# నామాపురం గ్రామంలో గడుపు గడప ప్రచారం

గట్టుప్పల్ ప్రభత సూర్య డిసెంబర్. 9 గట్టుప్పల్ మండలం నామపురం.గ్రామం. లో.కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి భీమనపల్లి రాములు ఇంటింటి ప్రచారంలో ప్రతి వార్డు సమస్యలు తెలుసుకుని నాకు అవకాశం ఇస్తే ఊరు అభివృద్ధి చేస్తాను ఎలాంటి సమస్యలు ఉన్న చేస్తాను హామీ ఇచ్చారు, భారీ సంఖ్యలో గ్రామ ప్రజలు ముందుకు వచ్చి భారీ మెజారిటీతో గెలిపిస్తామని ప్రజలు ధీమా వ్యక్తం చేశారు మన గ్రామం లో ఉంటూ గ్రామ రుణం తీర్చుకోవడానికి ముందుకు వచ్చాను. అని ఈసారి నాకు అవకాశం ఇచ్చి ప్రజల ఆశీర్వదించాలని గడపగడపకు తిరగడం జరిగింది ఈ కార్యక్రమంలో.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు.తదితరులు పాల్గొన్నారు.



## సోనియాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎంపి యాదవ్

**న్యూఢిల్లీ,సూర్య ప్రతినిధి:** రాజ్యసభ సభ్యుడుఎం. అనిల్ కుమార్ యాదవ్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్, రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి సోనియా గాంధీని కలిసి ఆమెకు 79వ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శ్రీమతి సోనియా గాంధీకి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు మరియు శుభాభినందనలను తెలియజేశారు. జాతీయ రాజకీయాల్లో సోనియా గాంధీ దీర్ఘకాలిక సేవలు, నాయకత్వం, ప్రజాసేవ పట్ల సోనియా గాంధీ నిబద్ధతకు గాఢమైన గౌరవాన్ని వ్యక్తం చేశారు. ఈ ప్రత్యేక సందర్భంలో అనిల్ కుమార్ యాదవ్ సోనియా గాంధీ ఆశీర్వాదాలు కూడా పొందారు. దేశవ్యాప్తంగా ఎంతోమందికి స్ఫూర్తినిచ్చే ఆమె మార్గనిర్దేశక పాత్రను ఆయన ప్రశంసించారు.

## పంచాయితీ ఎన్నికల కోసం స్కూళ్లకు సెలవులు

### పోలింగ్ జరిగే ప్రాంతాల్లో స్కూళ్ల మూత

**హైదరాబాద్,సూర్య ప్రతినిధి:** ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికల హడావుడి కొనసాగుతోంది. పంచాయతీ ఎన్నికల కారణంగా పాఠశాలలకు వరుస సెలవులు లభించనున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పాఠశాలల్లో ఏర్పాటు చేయనున్నారు. ఈ నేపథ్యంలో పోలింగ్ కేంద్రాలుగా ఉన్న పాఠశాలలకు ఆరు రోజులపాటు సెలవులు రాబోతున్నాయి. దీంతో ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలో ఉన్న విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఏకంగా ఆరు రోజుల పాటు సెలవులు దొరకనున్నాయి. తొలి విడత పోలింగ్ సందర్భంగా డిసెంబర్ 10, 11 తేదీల్లో పాఠశాలలకు హాలిడేస్ ఇస్తున్నట్లు ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు ఆయా జిల్లాల కలెక్టర్లు ఆదేశాలు కూడా జారీ చేశారు. ఇక రెండో విడత ఎన్నికల పోలింగ్ డిసెంబర్ 13, 14 తేదీల్లో జరగనున్నాయి. ఆ రెండు రోజులు రెండో శనివారం, ఆదివారం కావడంతో రెండు రోజులు కలిసి వచ్చాయి. మూడో విడత పోలింగ్ సందర్భంగా డిసెంబర్ 16, 17 తేదీల్లో పాఠశాలలకు హాలిడేస్ ప్రకటించారు. ఎందుకంటే పోలింగ్ సామగ్రిని సిద్ధం చేయడం, ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించడం కోసం ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. పోలింగ్ జరిగే ప్రాంతాల్లో ప్రభుత్వ, ప్రైవేట్, కార్మికులకు నెలవారి వేతనంతో కూడిన హాలిడే 11వ తేదీన ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు ఉత్తర్వు జారీ చేసింది. ఇదిలా ఉంటే.. డిసెంబర్ 25న క్రిస్మస్ పండగ, 26న బాక్సింగ్ డే, 28 ఆదివారం స్కూల్స్ కి సెలవులు రావడంతో విద్యార్థులు ఖుషీ ఖుషీగా ఉన్నట్లు తెలుస్తోంది.

## ప్రభాకర్ రావు బెయిల్ పిటిషన్ రద్దు కేసు

### చారణ వాయిదా వేసిన సుప్రీం కోర్టు



**న్యూఢిల్లీసూర్య ప్రతినిధి:** ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు బెయిల్ రద్దు చేయాలంటూ తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు ధర్మాసనం బుధవారానికి వాయిదా వేసింది. ఈ పిటిషన్‌ను సుప్రీంకోర్టు ధర్మాసనం మంగళవారం విచారించి.. ఈ నిర్ణయం తీసుకుంది. ఈ పిటిషన్‌పై నవంబర్ 18వ తేదీనే వాదనలు జరగాల్సి ఉంది. కానీ ప్రభాకర్ రావు తరఫు న్యాయవాది అందుబాటులో లేకపోవడంతో.. ఈ పిటిషన్‌పై విచారణ నేటికి వాయిదా పడింది.ఇక ఈ కేసులో కీలక ఆధారాలను ప్రభాకర్ రావు ధ్వంసం చేశారంటూ సుప్రీంకోర్టును ప్రభుత్వం ఆశ్రయించింది. డిజిటల్ ఎక్విప్‌మెంట్, పాస్ వర్డ్ ఇవ్వకుండా విసిగించడంతోపాటు విచారణకు ఆయన ఏ మాత్రం సహకరించడం లేదని ప్రభుత్వం తరఫు న్యాయవాదులు సుప్రీంకోర్టుకు తమ వాదనలను వినిపించారు. దీంతో ఫోరెన్సిక్ నిపుణుల ముందు ఐ క్లౌడ్, పాస్ వర్డ్ రీసెట్ చేయాలని గత విచారణలో ప్రభాకర్ రావును సుప్రీంకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతిపక్ష పార్టీల నేతలపైనే కాకుండా.. స్వపక్షంలోని పలువురి కీలక నేతలపై ఫోన్ ట్యాపింగ్ చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఇదే విషయాన్ని వివిధ రాజకీయ పార్టీలకు చెందిన అగ్రనేతలు సైతం ఆరోపించారు. 2023 ఏడాది చివరిలో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో.. కాంగ్రెస్ పార్టీకి ఓటరు పట్టం కట్టాడు. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం కొలువు తీరింది. ఫోన్ ట్యాపింగ్ అంశంపై వాస్తవాలు వెలికి తీయాలంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు సంస్థ (సిట్)ను ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా గత ప్రభుత్వంలో ఇంటెలిజెన్స్‌లో కీలకంగా వ్యవహరించిన పలువురు ఉన్నతాధికారులను సిట్ అధికారులు సుదీర్ఘంగా విచారించారు. దాంతో ఫోన్ ట్యాపింగ్ జరిగింది వాస్తవమని సిట్ అధికారుల ధృవీకరించారు. ఈ సందర్భంగా పలువురు ఉన్నతాధికారులను అరెస్ట్ చేశారు. అయితే ఈ కేసులో అత్యంత కీలకంగా వ్యవహరించిన ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు.. అమెరికాలో ఉన్నారు. ఆయనను భారత్‌కు రప్పించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పలు ప్రయత్నాలు చేసింది. ఈ విషయం తెలుసుకున్న ప్రభాకర్ రావు.. సిట్ అధికారులు అరెస్ట్ చేయకుండా ఉండాలంటూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ప్రభాకర్ రావును ముందస్తు అరెస్ట్ చేయవద్దంటూ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అనంతరం ఈ కేసు విచారణకు హాజరైన ప్రభాకర్ రావు.. సిట్ అధికారులు సంధించిన పలు ప్రశ్నలకు ఎటువంటి సమాధానాలు ఇవ్వలేదు. మరోవైపు ప్రభాకర్ రావుకు కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈ నేపథ్యంలో ఆయన బెయిల్ రద్దు చేయాలంటూ సుప్రీంకోర్టును రేవంత్ ప్రభుత్వం ఆశ్రయించింది. ఈ కేసును బుధవారానికి సుప్రీంకోర్టు వాయిదా వేసింది.

### అక్రమ నిర్మాణాల నిర్మూలనలో

# అధికారుల మౌనమేలా...!

### అల్కాపూర్ టౌన్‌షిప్‌లో అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు

### తీసుకునే అనుమతులకు సంబంధం లేకుండా నిర్మాణాలు

### ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్న అక్రమార్కులు



**గండిపేట్, : సూర్య ప్రతినిధి:** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మణికొండ సర్కిల్‌లో అక్రమ నిర్మాణాల దందా జోరుగా సాగుతోంది. స్థానిక టౌన్ ప్లానింగ్ అధికారుల సహకా రాలు మెండుగా ఉండటంతో అక్రమార్కులు విచ్చలవిడిగా రెచ్చిపోతున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అధికారుల అండదండలతోనే ఈ ఉల్లంఘనలు జరుగుతున్నాయని స్థానికంగా తీవ్ర చర్చ జరుగుతుంది. ఈ విషయంపై ఫిర్యాదులు చేసినా అధికారులు మౌనంగా ఉండటమేంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. తీసుకునే అనుమతులను కాదని అక్రమంగా నిర్మాణాలు ఎలా చేపడుతారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అసలే నగర శివారులో మణికొండ ప్రాంతం ఎంతో ప్రాముఖ్యమున్న ప్రాంతమని, ఇక్కడ ఫ్లాట్ల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని ప్రజలు తెలుపుతున్నారు. ఈ నేపథ్యంలో ఇలాంటి అక్రమ నిర్మాణాలు జరగడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు.

**నిబంధనలు గాలికి... నిర్మాణాలు ఆకాశానికి**

మణికొండ గతంలో మున్సిపాలిటీగా ఉన్నప్పుడు మంజూరైన జీం2 (గ్రౌండ్ ప్లస్ రెండు అంతస్తులు) నిర్మాణ అనుమతిని సైతం లెక్క చేయకుండా, అల్కాపూర్ టౌన్‌షిప్ స్ట్రీట్ నెంబర్ 6 లోని ప్లాట్ నం.30 వద్ద ఒక భవన యజమాని జీం5 (గ్రౌండ్ ప్లస్ ఐదు అంతస్తుల) నిర్మాణం చేపడుతున్నారు. ఇప్పటికే మూడు అంతస్తులు పూర్తయినట్లు స్థానికులు చెబుతున్నారు. అయితే ఈ విషయంలో అధికారులకు తెలిసి మౌనంగా ఉంటున్నారా లేక ఏమీ తెలియక మౌనంగా ఉంటున్నారా ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి అక్రమ నిర్మాణాల కారణంగా ప్రభుత్వానికి కోట్లల్లో ఆదాయం గండి పడుతుందనే విషయం తెలియదా అని సామాన్యుడు ప్రశ్నిస్తున్నాడు. గ్రేటర్‌లో విలీనం కాబోతున్నామనే సాకుతో, ఎటువంటి అధికారిక అనుమతి లేకుండానే ఈ భారీ నిర్మాణం జరుగుతోందని స్థానికులు తెలుపుతున్నారు. దీనివల్ల మున్సిపల్ ఫీజులు, డెవలప్‌మెంట్ ఛార్జీలు సహా ప్రభుత్వ ఖజానాకు కోట్లాది రూపాయల ఆదాయ నష్టం వాటిల్లుతోంది.

**అధికారుల మౌనం వెనుక కారణమేమిటి..**

ఈ అక్రమ నిర్మాణంపై మణికొండ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులకు స్థానికులు ఫిర్యాదు చేసినప్పటికీ, నోటీసులు ఇచ్చిన తర్వాత కూడా నిర్మాణం కొనసాగుతున్నా అధికారులు పట్టించుకోకపోవడంపై తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అధికారులకు డబ్బులు ముట్టడంతోనే వారు అక్రమ నిర్మాణాలపై నోరు మెదపడం లేదని, అందుకే నిర్మాణాలు కొనసాగిస్తున్నారని చర్చ కొనసాగుతుంది. అల్కాపూర్‌తో పాటు మణికొండ సర్కిల్ పరిధిలో జరుగుతున్న పలు నిర్మాణాల వెనుక కూడా ఇదే తరహా లావాదేవీలు ఉన్నాయనే ఆరోపణలు వస్తున్నాయి.

**నిఘా పెంచాలి...**

మున్సిపల్ నిబంధనలను ఉల్లంఘిస్తున్న యజమానులపై, వారికి సహకరిస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కమిషనర్, హైదరాబాద్ మేయర్ ఈ విషయంపై వెంటనే స్పందించి, మణికొండ మున్సిపల్ సర్కిల్ కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలి. ప్లాట్ నెంబర్ 30 వద్ద జరుగుతున్న జీం5 అక్రమ నిర్మాణాన్ని తక్షణమే నిలిపివేసి, సంబంధిత యజమానిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ అక్రమాలకు సహకరిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులపై విచారణ జరిపి, వారిని సస్పెండ్ చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## హైదరాబాద్‌ను పిల్మ్ గ్లోబల్ అభివృద్ధికి సహకారం

### సిఎం రేవంత్ ఆప్యాయంగా పిలిచినందుకు థాంక్స్.. మెగాస్టార్ చిరంజీవి వెల్లడి



**హైదరాబాద్,సూర్య ప్రతినిధి:** హైదరాబాద్‌ను ఫిలిమ్ గ్లోబల్ హబ్‌గా చేయాలనే అంశాన్ని ముఖ్యమంత్రి ఎంతో ధైర్యంగా నాతో చెప్పారని మెగాస్టార్ చిరంజీవి అన్నారు. ఫ్యూచర్ సిటీకి అన్ని రకాల సెక్టార్లను ఆహ్వానించడం రేవంత్ రెడ్డి ఒక్కరికే సాధ్యమైందని ఈ సందర్భంగా చిరంజీవి తెలిపారు. తెలంగాణాలో అన్ని వనరులు ఉన్నాయని.. ప్రపంచానికి హైదరాబాద్ సినిమా హబ్ గా మార్చేందుకు తామంతా సీఎం వెంట ఉంటామని హామీ ఇచ్చారు. ఫ్యూచర్ సిటీలో రెండో రోజు జరిగిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లో టాలీవుడ్ నటుడు మెగాస్టార్ చిరంజీవి పాల్గొన్నారు. తనపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమానికి ఆహ్వానించారని ఈ సందర్భంగా మెగాస్టార్ గుర్తుచేశారు. సీఎం కోరిక మేరకు ఎంతో ఆనందంగా ఇక్కడకు వచ్చానని చెప్పారు. ఇదో గొప్ప సమ్మిట్ అని కొనియాడారు. ఈ సమ్మిట్ కోసం ఆహ్వానించేందుకు భట్టి విక్రమార్క తన వద్దకు వచ్చారని చిరు పేర్కొన్నారు. సినిమా షూటింగ్ సందర్భంగా ఆ సమయంలో తాను హీరోయిన్‌తో డ్యాన్స్ చేస్తూ ఉన్నానని చెప్పుకొచ్చారాయన. 'గొప్ప సమ్మిట్ ఇది. తెలంగాణ రైజింగ్ కొత్త ఇనిషియేటివ్. చాలా ఆనందంతో ఇక్కడికి వచ్చాను. చిరంజీవిని ఒక్కడినే ఇక్కడ కూర్చోబెట్టారని ఎవరూ అనుకోవద్దు. సినిమా సొసైటీ గురించి తెలిసిన వ్యక్తిగా నన్ను ఆహ్వానించారు. పరిశ్రమ మనిషిగా మాత్రమే ఇక్కడకు వచ్చాను. యువతను గురించి మాట్లాడుతూ.. ఎంటర్‌టైన్మెంట్ వైపునకు మళ్లిస్తే వ్యసనాలకు దూరమయ్యే అవకాశముందన్నారు. సరైన మౌలిక వసతులను కల్పిస్తే సినీ పరిశ్రమ గ్లోబల్ హబ్‌గా మారుతుందని చిరు వివరించారు. ప్రపంచం మొత్తం హైదరాబాద్ వైపు చూసేలా తాము సహకరిస్తామని ఫ్యూచర్ వేదికగా మెగాస్టార్ ప్రకటించారు.

## తెలంగాణ రైజింగ్ సమ్మిట్

### ముగింపు వేడుకల్లో ఆకట్టుకున్న డ్రోన్ షో

**హైదరాబాద్,సూర్య ప్రతినిధి:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన రైజింగ్ గ్లోబల్ సమిట్ ముగింపు వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన భారీ డ్రోన్ షో అందరిని ఆకట్టుకుంది. తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంట్ లక్ష్యాలను వివరించే థీమ్‌లతో డ్రోన్ షో ఏర్పాటు చేశారు. గిన్నిస్ బుక్ రికార్డు సాధించేలా 3 వేల డ్రోన్‌లతో ప్రత్యేక ప్రదర్శన నిర్వహించారు. గతంలో అబుదాబిలో డ్రోన్ల ప్రదర్శనను మించి దీనిని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన గిన్నిస్ వరల్డ్ రికార్డు సభ్యులు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి ధృవపత్రాన్ని అందజేశారు. ఈ సమ్మిట్ 2025 ముగింపు వేడుకల్లో భారీగా బాణసంచా కాల్చారు. ఈ వెలుగుల్లో గ్లోబల్ సమ్మిట్ ప్రాంగణం ప్రత్యేక శోభను సంతరించుకుంది

# తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన రోజు

**సోనియా జన్మదినం సందర్భంగా ఏటా ఉత్సవాలు**

**వర్చువల్‌గా జిల్లా కేంద్రాల్లో తెలంగాణ తల్లి విగ్రహాలు ఆవిష్కరణ**

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ వేదికపై నుంచి జిల్లాల కలెక్టరేట్లలోని తెలంగాణ తల్లి విగ్రహాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్చువల్ గా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడుతూ.. గ్లోబల్ సమ్మిట్ వేదికగా జిల్లాల్లోని కలెక్టరేట్ల పరిధిలోని తెలంగాణ తల్లి విగ్రహాలను వర్చువల్ గా ఆవిష్కరించుకోవడం సంతోషకరం అన్నారు. ÷ాలుగు కోట్ల ప్రజల అకాంక్షలను గుర్తించి యూపీఏ ప్రభుత్వం డిసెంబరు 9న తెలంగాణ ఏర్పాటును ప్రకటించిందని గుర్తు చేశారు. ప్రత్యేక తెలంగాణలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం గతేడాది డిసెంబర్ 9 న సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించింది. ఎన్ని అడ్డంకులు, ఆటంకాలు ఎదురైనా సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ఇచ్చారు. సోనియా గాంధీ జన్మదినం డిసెంబరు 9 నే అందుకే ప్రతి ఏడాది డిసెంబర్ 9ని తెలంగాణ తల్లి ఆవిర్భావ దినోత్సవం, సోనియా గాంధీ పుట్టినరోజు జరుపుకోవడం మన అందరికీ సంతోషదాయకం అన్నారు. డిసెంబర్ 9, 2009 న సోనియా గాంధీ నేతృత్వంలో తెలంగాణ ఏర్పాటు పక్రియ ప్రారంభిస్తున్నట్లు ప్రకటించిన రోజు ఇదని, ప్రకటన తెలంగాణ ప్రజలకు సంతోషాన్ని ఇచ్చింది.. ఆత్మగౌరవాన్ని నిలబెట్టిందన్నారు. అందుకే ప్రజా ప్రభుత్వంలో ఈ రోజుని తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవం జరుపుకోవాలని నిర్ణయించుకున్నాం. అందులో భాగంగానే గత ఏడాది సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించి పరిపాలనలో ఒక స్ఫూర్తి తీసుకొచ్చాం. వాళ తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టరేట్లలో తెలంగాణ తల్లి విగ్రహాలను ఆవిష్కరించుకున్నాం అని సిఎం అన్నారు. 2004 లో కరీంనగర్ గడ్డపై నుంచి తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తామని సోనియా గాంధీ మాట ఇచ్చారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రజల ఆకాంక్షలు నెరవేర్చిన సోనియా గాంధీ జన్మదినం డిసెంబర్ 9 తెలంగాణ రాష్ట్రం ఉన్నంత కాలం తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవం, తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చిన సోనియా గాంధీ జన్మదిన ఉత్సవాలను జరుపుకుంటాం అని సిఎం ప్రకటించారు.

# వందేమాతర గీతం బెంగాల్‌కే పరిమితమా?

**ప్రియాంక వ్యాఖ్యలపై మండిపడ్డ అమిత్ షా**

**న్యూఢిల్లీ, ప్రభాత సూర్య :** పశ్చిమబెంగాల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకే ప్రభుత్వం వందేమాతరంపై చర్చను చేపట్టిందంటూ కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ చేసిన వ్యాఖ్యలను కేంద్ర హోం మంత్రి అమిత్‌షా తిప్పికొట్టారు. జాతీయ గేయం బెంగాల్‌కు మాత్రమే పరిమితం కాదన్నారు. జాతీయగేయాన్ని రాజకీయాలతో ముడిపెట్టడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. 'వందేమాతరం' 150 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా రాజ్యసభలో మంగళవారంనాడు జరిగిన చర్చలో అమిత్‌షా పాల్గొన్నారు. 'వందేమాతరం' 150 ఏళ్లు పూర్తి చేసుకోవడంపై చర్చ ఎందుకని కొందరు సభ్యులు ప్రశ్నిస్తున్నారని, అయితే కాలంతో సంబంధం లేకుండా దేశప్రజల్లో వందేమాతరం ఎప్పటికీ స్ఫూర్తి నింపుతూనే ఉందని అమిత్‌షా అన్నారు. ఆ గేయానికి గతంలోనూ ఎంతో ఔన్నత్యం ఉందని, 2047లోనూ ఉంటుందని చెప్పారు. వందేమాతర గేయాన్ని ఎందుకు చర్చించాలని ప్రశ్నించే వారు ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. ఎన్నికలకు ముడిపెట్టి వందేమాతరం కీర్తిని తక్కువచేసి చూపాలని కొందరు అనుకుంటున్నారని విమర్శించారు. వందేమాతరం గేయాన్ని రచించిన బంకిం బాబు బెంగాల్‌లో పుట్టడం నిజమని, కానీ వందేమాతరం బెంగాల్‌కో, ఇండియాకో మాత్రమే పరిమితమైంది కాదని అన్నారు. దేశ స్వాతంత్య్రం కోసం పోరాడిన భారతీయ వీరులు ప్రపంచంలో అజ్ఞాతంగా ఎక్కడ కలిసినా వందేమాతరం అని నినదించేవారని అన్నారు. నేటికీ మన సరిహద్దుల్లో దేశ అంతర్గత భద్రత కోసం ప్రాణత్యాగాలు చేస్తున్న మన బలగాల నోట నిరంతరం వందేమాతరం మారుమోగుతోందని అన్నారు. తరతరాలకు వందేమాతరం స్ఫూర్తినిస్తోందని, వందేమాతర గేయంపై ఉభయసభల్లోనూ చర్చ జరపడం వల్ల భవిష్యత్ తరాలవారు కూడా మన జాతీయ గేయం ప్రాధాన్యత, కీర్తిని తెలుసుకునే అవకాశం కలుగుతుందని చెప్పారు. బుజ్జగింపు రాజకీయాల కోసం వందేమాతర గేయాన్ని కాంగ్రెస్ విడగొట్టి ఉండకపోతే దేశ విభజన జరిగి ఉండేది కాదని అమిత్‌షా విమర్శించారు. వందేమాతరం 100 ఏళ్లు పూర్తి చేసుకున్నప్పుడు దేశంలో ఎమ్జర్గ÷న్సీ విధించారని, దీంతో జాతీయ గేయం కీర్తిని చాటేందుకు అవకాశం లేకుండా పోయిందని అన్నారు. వందేమాతరం అంటూ నినదించిన వారిని ఇందిరాగాంధీ జైళ్లలో పెట్టించారని చెప్పారు. వందేమాతరంపై సోమవారంనాడు చర్చ జరిగినప్పుడు కూడా గాంధీ ఫ్యామిలీకి చెందిన ఇద్దరు గైర్హాజరయ్యారని గుర్తుచేశారు. జవహర్ లాల్ నెహ్రూ నుంచి ఇవాల్టి నాయకత్వం వరకూ వందేమాతర గేయాన్ని వ్యతిరేకిస్తూనే ఉన్నారని విమర్శించారు.

# ప్రయాణికులు కేంద్రంగా విమానయాన రంగం

**కొలిక్కి వస్తున్న ఇండిగో కార్యకలాపాలు**

**డీజీసీఏ నివేదిక ఆధారంగా ఇండిగోపై చర్యలు**

**లోక్‌సభలో మంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడి**

**న్యూఢిల్లీ, ప్రభాత సూర్య :** భారతదేశ విమానయాన రంగాన్ని ప్రయాణీకుల కేంద్రీకృతంగా మార్చడానికి దీర్ఘకాలిక చర్యలు చేపట్టామని కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. ఇండిగో సంక్షోభంపై కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు మంగళవారం లోక్‌సభలో కీలక ప్రకటన చేశారు. ఇండిగో కార్యకలాపాలు వేగంగా స్థిరీకరించబడుతున్నాయని తెలిపారు. భద్రత పూర్తిగా అమలులో ఉందని అన్నారు. సంక్షోభానికి ఇండిగో విమానయాన సంస్థే జవాబుదారీగా ఉందని స్పష్టం చేశారు. ఇండిగో సంస్థకు షోకాజ్ నోటీసులు కూడా ఇచ్చామన్నారు. ఇండిగో సంస్థ ప్రణాళికా వైఫల్యాలు, నిబంధనలను పాటించకపోవడం వల్లే ప్రయాణీకులకు ఇంత ఇబ్బంది కలిగిందని తెలిపారు. దేశవ్యాప్తంగా అన్ని ఇతర విమానయాన సంస్థలు సజావుగా నడుస్తున్నాయని అన్నారు. అన్ని విమానాశ్రయాల్లో సాధారణ పరిస్థితులు ఉన్నాయని, రద్దీ ఇబ్బందులు లేవని చెప్పారు.

# తెలంగాణ మట్టిలోనే గొప్ప చైతన్యం



**హైదరాబాద్,పభాత సూర్య :** తెలంగాణ మట్టిలోనే గొప్ప చైతన్యం ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. పేదల్లో నిరుపేదలకు సహాయం చేయడానికే తాము ప్రాధాన్యం ఇస్తామన్నారు. సమాజంలో వివక్షత నిర్మూలన తమ లక్ష్యమని తెలిపారు. మంగళవారం ఫ్యూచర్ సిటీలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025లో సీఎం రేవంత్ ప్రసంగించారు. విజన్ డాక్యుమెంట్-2047 రూపకల్పనలో అందరి భాగస్వామ్యం ఉందన్నారు. నీతి ఆయోగ్, ఐఎస్‌బీ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతోపాటు ప్రజలు భాగమయ్యా రన్నారు. స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు కల్పించేందుకే.. తెలంగాణ విజన్ డాక్యుమెంట్-2047 రూపొందించామని చెప్పారు.విద్య కోసం ఖర్చు చేసేది వ్యయం కాదని పెట్టబడి అని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. విద్యలో నాణ్యతతోపాటు నైపుణ్యాన్ని అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్‌ను సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. 'తెలంగాణ రైజింగ్ 2047' దార్శనిక పత్రం, రాబోయే రెండు దశాబ్దాల్లో రాష్ట్రాన్ని సమగ్రంగా, సమ్మిళితంగా సుస్థిరంగా అభివృద్ధి చేసే దిశగా భవిష్యత్తు కు బాటలు వేసే దార్శనిక పత్రం తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ అని అన్నారు. రాబోయే రోజుల్లో ప్రపంచంతో పోటీ పడేలా తెలంగాణను ఆవిష్కరించే బృహత్తరమైన ప్రయత్నంలో భాగమే తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంట్ రూపొందించామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉజ్వల భవిత కోసం..ప్రజల భవిష్యత్తు కోసం.. భావి తరాల కోసం.. ముందుచూపుతో 'తెలంగాణ రైజింగ్ 2047' డాక్యుమెంట్ రూపుదిద్దుకుందని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో రాష్ట్ర ప్రభుత్వం ఈ డాక్యుమెంట్ తయారు చేసింది.నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల అభిప్రాయాలు.. ఆకాంక్షలకు ఇందులో చోటు కల్పించింది. అన్ని శాఖల మంత్రులు, అన్ని విభాగాల అధికారులు, మేధావులు, అన్ని రంగాల నిపుణులు, పారిశ్రామికవేత్తలు, సామాజిక, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల సలహాలకు ప్రాధాన్యమిచ్చింది. ఈ డాక్యుమెంట్ తయారీలో నీతి ఆయోగ్ కీలక భూమిక నిర్వహించింది. ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ ప్రొఫెసర్లు డాక్యుమెంట్ తయారీలో పాలుపంచుకు న్నారు. వరుస సంప్రదింపులు, రోజుల తరబడి చర్చలు, ప్రపంచవ్యాప్తంగా పేరొందిన ప్రముఖుల సలహాలు, సూచనలు, వివిధ దేశాలు అనుసరిస్తున్న ఆదర్శవంతమైన విధానాలన్నింటినీ ప్రభుత్వం అధ్యయనం చేసింది. వీటన్నింటినీ విశ్లేషించుకొని.. వడపోసి.. తెలంగాణ భవిష్యత్తు ఎలా ఉండాలో ఈ దార్శనిక పత్రంలో పొందుపరిచింది. ఇందులో ఉన్న ప్రతి అధ్యాయం తెలంగాణ పురోగాభివృద్ధికి దోహదపడుతుంది. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా వృద్ధి చేయడం తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్ విజన్ ప్రధాన లక్ష్యం. దీంతో తెలంగాణ అభివృద్ధిలో ప్రపంచ దేశాలకు ధీటుగా నిలబడి.. దేశంలోనే అత్యంత అభివృద్ధి చెందిన రాష్ట్రాల్లో ఒకటిగా నిలుస్తుంది.రాష్టం నలుమూలల అన్ని జిల్లాల నుంచి దాదాపు 4 లక్షల మంది ఆకాంక్షలు.. అభిప్రాయాలతో ఈ డాక్యుమెంట్ రూపొందించారు. 65 శాతం యువత ఈ ఉజ్వల తెలంగాణ భవిష్యత్ రూపకల్పన లో పాలుపంచుకున్నారు.అదునాతన సాంకేతికత, కొత్త ఆవిష్కరణలు, సమర్థవంతమైన ఆర్థిక వనరులతో పాటు సుపరిపాలన ఈ ఆర్థిక వృద్ధికి ఉత్ప్రేరకంగా పని చేస్తాయి. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల అభివృద్ధికి మూడు-జోన్ల అభివృద్ధి నమూనాను ఈ డాక్యుమెంట్ కీలకంగా ప్రస్తావించింది. హైదరాబాద్ సిటీ తో పాటు పరిసర ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాల మధ్య సమతుల్య, పరస్పర ఆధారిత వృద్ధిని సాధించే సంకల్పం.2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను సాధించాలనే మైలు రాయి ని నిర్దేశిరచింది. 2047 నాటికి జాతీయ జిఎస్‌డిపిలో తెలంగాణ వాటా పదో వంతు కు చేరాలని లక్ష్యంగా ఎంచుకుంది. పెట్టుబడులకు గమ్యస్థానంగా, ఆవిష్కరణలకు కేంద్రంగా తెలంగాణను ప్రపంచ స్థాయి మౌలిక వసతులున్న అత్యాధునిక రాష్ట్రంగా తీర్చిదిద్దటం. అన్ని వర్గాలకు సమాన గౌరవం, సమాన అవకాశాలు కల్పించే ఆదర్శవంతమైన రాష్ట్రంగా నిలబెట్టడం లక్ష్యంగా ఈ డాక్యుమెంట్ రూపొందింది.



# రాజ్యాంగాన్ని గుప్పిట్లో పెట్టుకునే కుట్ర

**ఆర్‌ఎస్‌ఎస్ చేతుల్లోకి రాజ్యాంగ వ్యవస్థలు**

**సర్‌పై చర్చలో రాహుల్ ఘాటు విమర్శలు**



**న్యూఢిల్లీ, ప్రభాత సూర్య :** రాజ్యాంగ వ్యవస్థలను చేతుల్లోకి తీసుకోవడమే రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఎజెండా అని, ఆ ఎజండానే ప్రభుత్వం అమలు చేస్తోందని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌పై మంగళవారం నాడు లోక్‌సభలో జరిగిన చర్చలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. ఆర్‌ఎస్‌ఎస్ వాదులకు సమానత్వంపై నమ్మకం లేదని, అన్ని వ్యవస్థలపైనా ఆధిపత్యం చూపుతున్నారని విమర్శించారు. ఎన్నికల వ్యవస్థను సైతం ఆర్‌ఎస్‌ఎస్ తన గుప్పిట్లో ఉంచుకుందని ఆరోపించారు. ఇప్పటికే దేశంలోని విద్యావ్యవస్థను మార్చేశారని, దేశంలోని వైవిధ్యాన్ని నాశనం చేస్తున్నారని అన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ వ్యతిరేకులను ప్రభుత్వం టా÷-గ్గ÷ట్ చేస్తోందని ఆరోపించారు.ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసేందుకే ఈసీని వాడుకుంటున్నారని, క్షేత్ర స్థాయిలో ఎన్నికల సంస్కరణలు అమలు కావడం లేదని రాహుల్ ఆరోపించారు. ఈసీ నియామకంలో మోదీ, అమిత్‌షాకు ఎందుకంత ఆసక్తి అని ప్రశ్నించారు. ఎన్నికల కమిషనర్లకు మోదీ, అమిత్‌షా బహుమతులిస్తున్నారని, సీబీఐ, ఈడీలను ప్రభుత్వం తన గుప్పిట్లో ఉంచుకుందని ఆరోపణలు గుప్పించారు. కేంద్రం, ఎన్నికల సంఘం కుమ్మకయ్యాయని, తాను నిజాలు మాట్లాడుతుంటే బీజేపీ జీర్ణించుకోలేక పోతోందని అన్నారు. తాను ఏదీ తప్పుగా మాట్లాడలేదని, పూర్తి ఆధారాలతోనే మాట్లాడుతు న్నానని చెప్పారు. ఎన్నికల సంస్కరణలపై కేంద్రం గొప్పలు చెప్పుకుంటోందని రాహుల్ విమర్శించారు. ఉత్తరప్రదేశ్, హరియాణాలో పలు చోట్ల 'ఓట్ చోరీ' జరిగిందన్నారు. ఎన్నికల సీసీ ఫుటేజ్‌ను ధ్వంసం చేశారని, ఫేక్ ఓట్లపై ఈసీ క్లారిటీ ఇవ్వలేదని చెప్పారు. తాను అడిగిన ప్రశ్నలకు ఇప్పటికీ ఈసీ సమాధానం ఇవ్వలేదని అన్నారు.

# 11 నుంచి అటల్ సందేశ్ యాత్ర

**అభినందనలు తెలిపిన చంద్రబాబు**

**ఎన్డీయే మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలతో టెలీకాన్ఫరెన్స్**

**అమరావతి, ప్రభాత సూర్య :** వాజ్ పేయి స్ఫూర్తిని యువతలో నింపేలా 'అటల్ సందేశ్... మోదీ సుపరిపాలన' యాత్ర తలపెట్టిన బీజేపీ కార్యవర్గానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభినందనలు తెలియజేశారు. మంగళవారం ఎన్డీయే మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సీఎం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ నెల 11వ తేదీ నుంచి 25వ తేదీ వరకు చేపట్టే 'అటల్ సందేశ్ - మోదీ సుపరిపాలన' యాత్రలో పాల్గొనాలని నేతలకు పిలుపునిచ్చారు. రాజకీయ భీష్మునిగా భావించే అటల్ జీ శతజయంతి ఉత్సవాలు జరుపుకోవడం సంతోషమన్నారు. దేశంలో సుపరిపాలనకు వాజ్‌పేయి నాంది పలికారని... ఆయన తీసుకొచ్చిన పాలసీలు దేశాభివృద్ధికి మంచి పునాదిని వేశాయని గుర్తుచేశారు. వాజ్ పేయి అజాత శత్రువని, ప్రతి భారతీయుడు గర్వపడే నాయకత్వాన్ని దేశానికి ఇచ్చారని అన్నారు.ఒక సాధారణ కుటుంబంలో జన్మించిన వాజ్ పేయి.. కష్టంతో ఎదిగి దేశానికి నాయకత్వం వహించార న్నారు. 9 సార్లు లోక్‌సభకు, 2 సార్లు రాజ్యసభకు ఎన్నికయ్యారంటేనే ఆయన గొప్పతనం తెలుస్తోందని సీఎం వెల్లడించారు. 18 ఏళ్ల వయసులో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారని.. 1998లో పోఖ్రాన్?2 అణు పరీక్షలు జరిపి భారతదేశ శక్తిని చాటారని కొనియాడారు. కార్గిల్ యుద్ధంతో శత్రువుకు తిరుగులేని సమాధానం ఇచ్చారన్నారు. వాజ్ పేయి హయాంలో వచ్చిన స్వర్ణ చతుర్భుజి హైవే ప్రాజెక్టు దేశ దశ దిశ మార్చిందన్నారు.



# కాలేజీ క్యాంపస్ డ్రామాకి సై

నటిగా సూపర్ హిట్ అయిన ఆలియా భట్ నిర్మాతగా మాత్రం ఇంకా హిట్ స్టేటస్‌ను సాధించలేక పోతున్నారు. ఎటర్‌నల్ సన్‌షైన్ పిక్చర్స్ అనే నిర్మాణ సంస్థను ప్రారంభించిన ఆలియా భట్, 'డార్లింగ్', జిగ్రీస్' సినిమాలను నిర్మించారు. ఈ రెండు సినిమాల్లోనూ ఆలియా భట్ లీడ్ రోల్ చేశారు. కానీ ఈ రెండు చిత్రాలూ హిట్ కాలేక పోయాయి. ఇప్పుడు ఆలియా భట్ మరో సినిమా నిర్మించేందుకు రెడీ అవుతున్నారని బాలీవుడ్ సమాచారం. అయాన్ ముఖర్జీ 'బ్రహ్మాస్త్ర' సినిమాకు డైరెక్షన్ డిపార్ట్‌మెంట్‌లో వర్క్ చేసిన శ్రీతీ ముఖర్జీ ఓ కాలేజీ క్యాంపస్ డ్రామా కథను సిద్ధం చేసి, ఈ కథను ఆలియా భట్‌కు వినిపించారట. ఆలీయాకు ఈ కథ నచ్చడంతో నిర్మించేందుకు ఓకే అన్నారట. అయితే కాలేజ్ క్యాంపస్ డ్రామా కాబట్టి తాను నటించకుండా, నూతన నటీనటులకు చాన్స్ ఇవ్వాలని ఆలియా భావిస్తున్నారని, ఆ దిశగా ఈ బ్యూటీ ప్రయత్నాలు మొదలుపెట్టారని సమాచారం. ఈ ఏడాది అక్టోబరులో షూటింగ్ స్టార్ట్ కానుందని బాలీవుడ్ టాక్. మరోవైపు నటిగా ఆలియా భట్ 'లవ్ అండ్ వార్' సినిమాలో నటిసస్తున్నారు. ఈ చిత్రంలో రణ్‌బీర్ కపూర్ హీరోగా నటిస్తుండగా, విక్కీ కౌశల్ మరో లీడ్ రోల్ చేస్తున్నారు. సంజయ్‌లీలా భన్సాలీ డైరెక్షన్‌లోని ఈ సినిమా వచ్చే ఏడాది వేసవిలో రిలీజ్ కానుంది.



# శ్రీకృష్ణుడి యుద్ధం

చిత్ర పరిశ్రమలో తొలిసారిగా శ్రీ కృష్ణుడిని ఒక యుద్ధవీరుడి పాత్రలో చూపించనున్నట్లు 'శ్రీ కృష్ణ అవతార్ ఇన్ మహోబా' చిత్రబృందం ప్రకటించింది. ముకుంద్ పాండే కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో అభయ్ చరణ్ ఫౌండేషన్%-%శ్రీజీ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్స్‌పై రూపొందనున్న ఈ చిత్రానికి 'శ్రీ కృష్ణ అవతార్ ఇన్ మహోబా' టైటిల్‌ను ప్రకటించారు. "ఇస్కాన్–ఢిల్లీకి చెందిన సీనియర్ ప్రీచర్ 'జితామిత్ర ప్రభు శ్రీ' ఆశీస్సులతో ఈ చిత్రం రూపొందుతోంది. 11–12వ శతాబ్దాల నాటి 'మహోబా' సాంస్కృతిక వైభవాన్ని, అలాగే భగవాన్ శ్రీ కృష్ణుడి దివ్యత్వాన్ని, ధీరత్వాన్ని, ఆధ్యాత్మిక ప్రభావాన్ని చూపించేలా ఈ సినిమా ఉంటుంది. పాన్ వరల్డ్ ప్రాజెక్ట్‌గా ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నాం. ప్రపంచస్థాయి సాంకేతిక నిపుణులతో తెరకెక్కుతున్న ఈ చిత్రం చరిత్ర, సాంస్కృతిక వారసత్వం, ఆధ్యాత్మికతను కలగలుపుతుంది. నటీనటులు, సాంకేతిక బృందంతో పాటు పూర్తి వివరాలను త్వరలో వెల్లడిస్తాం" అని చిత్రబృందం తెలిపింది. ఈ చిత్రానికి నిర్మాణ నిర్వహణ: అనిల్ వ్యాస్.



# ఇద్దరు దేవదాసులు!

కాలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో జరిగే ట్రయాంగిల్ లవ్ స్టోరీతో రూపొందిన చిత్రం 'ఒక పార్వతి ఇద్దరు దేవదాసులు'. ఈ చిత్రంలో సిద్ధార్థ్ మీనన్, దిలీప్ హీరోలుగా, రాశీ సింగ్ హీరోయిన్‌గా నటించారు. తోట రామకృష్ణ స్వీయ దర్శకత్వంలో నిర్మించిన చిత్రం ఇది. ఈ సినిమా త్వరలో విడుదల కానుంది. ప్రస్తుతంపోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుగుతోంది. "పార్వతి దేవదాసుల ప్రేమకథకు ఎంతటి క్రేజ్ ఉందో తెలిసిందే. ఇప్పుడు 'ఒక పార్వతి... ఇద్దరు దేవదాసులు' టైటిల్‌తో ఓ విభిన్నమైన చిత్రాన్ని ప్రేక్షకులకు అందించనున్నాం. ముఖ్యంగా యువతీ యువకులను అలరించేలా ఈ చిత్రం ఉంటుంది" అని యూనిట్ పేర్కొంది. రఘుబాబు, కశి రెడ్డి రాజ్‌కుమార్, వీరశంకర్, గౌతం రాజు తదితరులు నటించిన ఈ సినిమాకు సంగీతం: మోహిత్ రహమానియాక్, కెమెరా: శ్రీనివాసరాజు.

# హిందుస్తాన్... హిందుస్తాన్...

మేజర్ కుల్దీప్ సింగ్‌గా బాలీవుడ్ సీనియర్ నటుడు సన్నీ డియోల్ వెండితెరపైకి మళ్లీ వస్తున్నారు. సన్నీ డియోల్ హీరోగా నటించిన తాజా చిత్రం 'బోర్డర్ 2'. వరుణ్ ధావన్, దిల్జీత్ సింగ్, అహన్ శెట్టి, మేధా రాణా, మోనా సింగ్, సోనమ్ బజ్వా ఈ చిత్రంలోని ఇతర ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ చిత్రంలో మేజర్ కుల్దీప్ సింగ్ పాత్రలో కనిపిస్తారు సన్నీ డియోల్. శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 'బోర్డర్ 2' సినిమాలోని సన్నీ డియోల్ పాత్ర తాలూకు మోషన్‌పోస్టర్‌ను విడుదల చేశారు మేకర్స్. 'హిందుస్తాన్... హిందుస్తాన్... మేరీ జాన్ హిందుస్తాన్' అనే పాటతో ఈ మోషన్‌పోస్టర్ సాగుతుంది. అనురాగ్ సింగ్ దర్శకత్వంలో భూషణ్ కుమార్, క్రిషణ్‌కుమార్, జేపీ దత్తా, నిధి దత్తా నిర్మించిన ఈ చిత్రం వచ్చే ఏడాది జనవరి 22న విడుదల కానుంది. అయితే ఈ సినిమాను తొలుత జనవరి 23న రిలీజ్ చేయాలనుకున్నారు. కానీ ఒకరోజు ముందుగా... జనవరి 22న విడుదల చేస్తున్నట్లుగా అధికారికంగా ప్రకటించారు. ఇక 1971లో జరిగిన ఇండియా%-%పాకిస్తాన్ యుద్ధం నేపథ్యంలో సన్నీ డియోల్ హీరోగా నటించిన 'బోర్డర్' (1997) సినిమాకు సీక్వెల్‌గా 'బోర్డర్ 2' రూపొందింది. "27 సంవత్సరాల క్రితం ఇచ్చిన ఓ వాగ్దానాన్ని నెరవేర్చుకోవడానికి ఓ సైనికుడు తిరిగి వస్తున్నాడు" అంటూ ఈ సినిమాను ప్రకటించిన సమయంలో ఈ చిత్రబృందం పేర్కొంది.



# ప్రశ్నిస్తే పొగరంటారు..

'గతంతో పోలిస్తే నేను చాలా మారాను. నా ఆలోచనా విధానంలో చాలా మార్పు వచ్చింది.' అన్నారు మలయాళ మందారం అనుపమ పరమేశ్వరన్. తనలో ఈ మార్పుకు గల కారణాలను కూడా ఇటీవల ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చారామె. 'పైకి కనిపించేంత అందంగా కథానాయికల జీవితం ఉండదు. ఇక్కడ అడుగడుగునా అవమానాలే. వాటన్నింటినీ భరించి నిలబడితేనే కొన్నాళ్లపాటు హీరోయిన్లుగా కెరీర్ సాగించగలం. ఉన్నది ఉన్నట్టు లొకేషన్లో మాట్లాడితే 'పొగరు' అంటారు. చెప్పిన టైమ్‌కి లొకేషన్‌కి వస్తే రెండుమూడు గంటలు ఖాళీగా కూర్చోబెడతారు. టైమ్‌కి షూటింగ్ ఎందుకు ప్రారంభించలేదని అడిగితే.. 'యాటిట్యూడ్' అంటారు. సహ నటులు ఆలస్యంగా వస్తారని తెలిసినా, మనల్ని మాత్రం టైమ్‌కి రమ్మంటారు. ఇదో శాడిజం. ఎవరికోసమే మన టైమ్ వేస్ట్ చేసుకోవడం, సంబంధం లేనివారి కోసం ఎదురు చూడటం నిజంగా నరకం. ఈ విషయంలో చాలాసార్లు బరస్టయి అవమానాలు ఎదుర్కొన్నాను. ఇప్పుడైతే పట్టించుకోవడం మానేశాను. ఇండస్ట్రీలోనే కాదు, బయట కూడా మహిళల విషయంలో ఇదే తంతు.' అంటూ అసహనం వ్యక్తం చేశారు అనుపమ పరమేశ్వరన్.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.